

R.N.I. NO. APTEL/2021/89247

epaper : www.kaanukatelugudaily.com

# కానుక

KANUKA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

AP కానుక TV TG

SIMULTANEOUSLY PUBLISED FROM : HYDERABAD, RANGAREDDY, GUNTUR, VISAKHAPATNAM

సంపుటి : 5 సంచిక : 102 | గుంటూరు - విశాఖపట్నం - కృష్ణా, తిరుపతి, శ్రీకాకుళం | గురువారం, ఏప్రిల్ 24, 2025 | ఎడిటర్ - ఎస్. మల్లిఖార్జునరావు M.Com (FCA) | పేజీలు : 8 వెల : రూ. 3.00

Circulated at Tiruathi, Chittoor, Nellore, Prakasam Dist , Bapatla, Alluri Sitharama Raju Disit, Vijayanagaram Anakapalli, Kurnool, Anantapur, Nandyal





# ఉగ్రవాద చర్యలను ఉపేక్షించేది లేదు..!

## 'పహల్గాం' ఘటనపై తీవ్రంగా స్పందిస్తున్న మోదీ సర్కార్

జమ్ముకశ్మీర్ అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రమూకలు జరిపిన ఘాతుకానికి దేశం ఉలిక్కి పడింది. పహల్గాంలోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు జరిపిన మారణహోమానికి అభం శుభం తెలియని 28 మంది పర్యాటకులు మృతి చెందారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులు ఉన్నారు. సైనిక దుస్తుల్లో వచ్చిన టెర్రరిస్టులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. కాల్పుల శబ్దం విన్న భద్రతా బలగాలు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ఉగ్రమూకల కోసం వేట మొదలు పెట్టాయి. ఉగ్రవాద దాడిపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ, 'ఈ దాడి వెనుక ఉన్నవారిని ఎవరినీ వదిలిపెట్టం. వారిని చట్టం ముందు నిలబెడతాం' అని ప్రధాని మోదీ చెప్పారు. ఆయన ఉగ్రవాదం ఎప్పటికీ విజయం సాధించలేదని, భారత్ ఉగ్రవాదాన్ని శక్తివంతంగా ఎదుర్కొంటుందని ఆయన మునుపటి లెక్కలు మరింత బలపడతాయని స్పష్టం చేశారు.

**మరణించిన పర్యాటకుల కుటుంబాలకు ప్రధాని మోదీ సంతాపం..** ఈ దాడిలో మరణించిన పర్యాటకుల కుటుంబాలకు ప్రధాని మోదీ తన సంతాపాన్ని తెలిపారు. 'మేము గాయపడినవారికి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాము. బాధిత కుటుంబాలకు అన్ని విధాల సహాయం అందిస్తాం' అని ఆయన చెప్పారు. ఈ ఘటనపై ప్రపంచ దేశాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ ఈ ఘటనను పిరికిపంద చర్యగా అభివర్ణించారు. అటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ ఘటనను అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇప్పటికే పహల్గాం చేరుకున్న భారత హోం మంత్రి అమిత్ షా.. మృతదేహాలకు నివాళి అర్పించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపి ఓదార్చారు. అయితే ఉగ్రమూకలు జరిపిన ఈ దాడిపై ప్రధాని మోదీ ఏం నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఉత్కంఠంగా మారింది. అతి త్వరలోనే ప్రధాని మోదీ సంచలన నిర్ణయం తీసుకుంటారని భద్రతా బలగాలతోపాటు దేశ ప్రజలు భావిస్తున్నారు. గతంలో 2016లో భారత సైనిక స్థావరంపై ఉగ్రమూకలు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 19 మంది సైనికులు మరణించారు. ఆ ఘటనకు ప్రతీకారంగా ప్రధాని మోదీ పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రైక్ ప్రకటించారు. "ఉరి సర్జికల్ స్ట్రైక్" 2016లో పాక్ ఆక్రమిత కశ్మీర్ లో భారత సైన్యం చేసిన ఒక సైనిక చర్య. ఇది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుంది. 2016 సెప్టెంబర్ లో ఉరిలో భారత సైనిక శిబిరంపై ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా ఈ దాడి జరిగింది. మళ్లీ అలాంటి సర్జికల్ స్ట్రైక్ కు ప్రధాని మోదీ నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. అదే కానీ జరిగితే పాకిస్థాన్ సరిహద్దుల్లోని ఉగ్రమూకలను ఏరి పారేయవచ్చని కాశ్మీర్ కు చెందిన మాజీ ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు.

పహల్గాం దాడి అనంతరం పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ పైనా కేంద్రం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. కాశ్మీర్, పీఓకే ప్రాంతంలో ఉగ్రవాదుల ఏరివేతకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. కాశ్మీర్ పరిస్థితులను ప్రధానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ వివరించారు. మరోవైపు త్రివిధ దళాధిపతులతో రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సమావేశమయ్యారు.




## లిక్కర్ స్కామ్.. కొల్లు రవీంద్ర మాస్ వార్నింగ్

అమరావతి, ఏప్రిల్ 23: రాష్ట్రంలో గత ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణం కేసు హాట్ టాపిక్‌గా నడుస్తోంది. ఈ స్కామ్‌లో నిందితులను పట్టుకునేందుకు సిట్ అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే పలు ఆధారాలను సేకరించిన సిట్... ఈ స్కామ్‌లో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేసి విచారించగా.. షాకింగ్ విషయాలు బయటకు వచ్చాయి. జగన్ చెప్పడం వల్లే తాను చేసినట్లు అంగీకరించారు రాజ్ కసిరెడ్డి. ఇదిలా ఉండగా.. మద్యం కుంభకోణానికి సంబంధించి ఒక్కొక్కటిగా వాస్తవాలు బయటకు వస్తుండటంపై మంత్రి కొల్లు రవీంద్ర స్పందించారు. గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారంటూ మండిపడ్డారు. అంతేకాకుండా అరాచక శక్తులకు స్థానం లేదంటూ వైసీపీకి మాస్ వార్నింగ్ ఇచ్చారు మంత్రి.

## ఉగ్రవాదం, హింసతో లక్ష్యాలేమీ సాధించలేరు: సీఎం చంద్రబాబు




అమరావతి: ఉగ్రవాద చర్యలు సమాజంపై మాయని మచ్చ అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఉగ్రవాదం, హింస ద్వారా లక్ష్యాలేమీ సాధించలేరని చరిత్ర చెప్తోందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో సీఎం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ఈ దారుణమైన చర్యకు బాధ్యులైన వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన తెలుగువారు చంద్రమౌళి, మధుసూదన్‌కు సీఎం సంతాపం ప్రకటించారు. వారి కుటుంబాలకు జరిగిన నష్టాన్ని భరించే శక్తి పొందాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొంటూ చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పహల్గాం ఉగ్రదాడి.. తీవ్రంగా కలచివేస్తోంది: పవన్ కల్యాణ్



పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలచివేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. ఈ దాడిలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ జనసేన పార్టీ రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడురోజులు సంతాప దినాలు పాటించనున్నట్లు తెలిపారు. "పహల్గాంలో జరిగిన దారుణమైన దాడి తీవ్రంగా కలచివేస్తోంది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు సంతాప దినాలను పాటిస్తుంది. మా పార్టీ జెండాను అవనతం చేస్తున్నాం. ఈ క్లిష్ట సమయంలో దృఢంగా ఉందాం. మన భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది. ఇలాంటి దారుణాలు మరోసారి జరగకుండా చూడాలి. మన సాయుధ దళాలపై నాకు పూర్తి నమ్మకం ఉంది. సమష్టిగా మనం దీన్ని అధిగమిద్దాం.. కలిసి కట్టుగా ఉందాం" అని పవన్ పోస్ట్ చేశారు. ఉగ్రదాడిని ఖండిస్తూ మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పార్టీ జెండాను అవనతం చేశారు.



## డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసు..

## పునర్విచారణకు పిటిషన్

కాకినాడ, ఏప్రిల్ 23: వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో తదుపరి విచారణ కోరుతూ ప్రాసిక్యూషన్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాజమండ్రి అట్రాసిటీ కోర్టులో పిటిషన్ దాఖలైంది. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు ఈ హత్య చేసిన క్రమంలో మరికొందరి సాయం తీసుకున్నాడని వారి వివరాలు తేల్చాల్సి ఉందని ప్రాసిక్యూషన్ పేర్కొన్నారు.

హత్యకు ముందు కాల్ డేటా.. టవర్ లొకేషన్ ఏవీ గతంలో పోలీసులు విచారించ లేదని మృతుడి తల్లి ఫిర్యాదు చేసింది. ఎమెల్సీ అనంతబాబు తన కొడుకును హత్య చేసినప్పుడు గన్‌మెన్లు ఏరన్న విషయాన్ని దర్యాప్తులో విస్మరించారని అభ్యంతరం తెలిపింది. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో కేసును తదుపరి విచారణ చేసేలా అనుమతి కోరుతూ ప్రాసిక్యూషన్ కోర్టులో పిటిషన్ వేశారు.




# పార్టీ క్యాడర్‌కు అండగా ఉంటా!

## వీరయ్య చౌదరి మృతదేహానికి నివాళులర్పించిన సీఎం చంద్రబాబు

ఒంగోలు: తెదేపా నేత వీరయ్య చౌదరి హత్యపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలుకు వెళ్లిన ముఖ్యమంత్రి.. వీరయ్య చౌదరి భౌతిక కాయానికి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యుల్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని, 12 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ దుర్మార్గానికి పాల్పడిన వారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

**దిల్లీలో ఉండగా తెలిసింది.. గొప్ప నేతను కోల్పోవడం బాధాకరం..** "నేను దిల్లీలో ఉన్నప్పుడు ఈ వార్త తెలిసింది. వెంటనే ఎస్పీతో మాట్లాడాను. ఈ హత్య జరిగిన విధానం చూస్తే.. కరడుగట్టిన నేరస్థులు సైతం చేయని రీతిలో ఉంది. భౌతికకాయంపై 53 చోట్ల కత్తిపోట్లు ఉన్నాయి. ఇది చూసిన తర్వాత రాష్ట్రంలో ఇలాంటి ఘోరమైన వ్యక్తులు కూడా ఉన్నారా? అనిపిస్తోంది. వీరయ్య చౌదరి మంచి నాయకుడు. సమర్థమంతమైన వ్యక్తి. యువగళం సందర్భంలో 100 రోజుల పాటు లోకేశ్‌తో తిరిగారు. అమరావతి రైతుల పాదయాత్ర సమయంలో అండగా నిలబడ్డారు. పార్టీకి ఒక సమర్థమైన వ్యక్తిగా పనిచేశారు. ఈ మండలంలో 10వేల ఓట్లు మెజార్టీ సాధించే పరిస్థితులో ఉన్నాడంటే ఎంత మంచి నాయకుడో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి మంచి నేతను కోల్పోవడం బాధాకరం.

**సమాచారం తెలిస్తే.. ఈ నంబర్‌కు చెప్పండి...** విభేదాలు వచ్చినప్పుడు హత్యలు చేయడం నీచమైన మనస్తత్వం. రాష్ట్రంలో ఇలాంటి ఘోరాలు జరగడాన్ని జీర్ణించుకోలేకపోతున్నా. నేర రాజకీయాలు చేసేవారిని ఉపేక్షించం. ఈ ఘటనకు సంబంధించి నిందితుల గురించి తెలిస్తే టోల్‌ఫ్రీ నంబర్ 9121104784కు చెప్పాలని కార్యకర్తలు, సామాన్య ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిని నూటికి నూరు శాతం పట్టుకొని శిక్షిస్తాం. హత్యా రాజకీయాలు చేసే వ్యక్తులు, హత్యలు చేసే వ్యక్తులకు ఒకటే హెచ్చరిస్తున్నా..

ఇలాంటి తప్పుడు పనులు చేసిన మీరు కూడా చివరకు కాలగర్భంలో కలిసిపోతారని గుర్తుంచుకోండి.

**నిందితుల్ని పట్టుకొని శిక్షించే దాకా వదలం...** వీరయ్య చౌదరి భార్య, కుమారుడితో మాట్లాడుతుంటే.. అసలు వాళ్లకు ఏమీ తెలియదు. ఆయన మిత్రులు, బంధువులతో మాట్లాడాను, డ్రైవర్‌తో మాట్లాడాను. ఈ ఘటన జరిగినప్పుడు ఆఫీస్‌లో అతడితో పాటు ఉన్న వ్యక్తినీ మెడపై కత్తితో బెదిరించారు. ఎవరూ గుర్తు పట్టకుండా ముసుగు వేసుకొని ఈ దుర్మార్గానికి ఒడిగట్టారు. ఏది ఏమైనా నిందితుల్ని పట్టుకొని శిక్షించి.. వీరయ్య చౌదరి ఆత్మకు శాంతి కలిగేలా చేస్తాం. ఈ ఘటనకు సంబంధించి ఏ సమాచారం ఉన్నా ఇవ్వండి. ఎవరినీ వదిలిపెట్టం. దొరికే వరకూ గాలిస్తాం. దర్యాప్తు చేస్తాం. పట్టుకొనే వరకు దర్యాప్తు కొనసాగుతుంది.

**పార్టీ కుటుంబ పెద్దగా నేనున్నా.. అధైర్యపడొద్దు..** వీరయ్య చౌదరి కుటుంబానికి అండగా ఉంటాం. ఆదుకుంటాం. మా కుటుంబ సభ్యుల మాదిరిగానే చూసుకుంటాం. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దు. పార్టీ కుటుంబ పెద్దగా నేనున్నా. మీకు అండగా ఉంటాను. ఇలాంటి దుర్మార్గులు, నేర రాజకీయాలు చేసేవారిని తుదముట్టించేంత వరకు ఈ పోరాటం ఆగదు. రాష్ట్రంలో గత ఐదేళ్లు చూశాం.

నేర చరిత్రకు మళ్లీ ఒకసారి శ్రీకారం చుట్టే పరిస్థితి కనిపించింది. హత్యలు చేయడం నీచమైన, దుర్మార్గమైన చర్య. ఈ హత్యోదంతాన్ని ఛేదించే వరకు పోలీస్ వ్యవస్థ నిద్రపోదు. నిందితుల్ని పట్టుకుంటాం. శిక్షిస్తాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# తెదేపా నేత వీరయ్య చౌదరి భౌతిక కాయానికి సీఎం చంద్రబాబు నివాళులు





నాగులుప్పలపాడు: నిన్న హత్యకు గురైన తెదేపా నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి భౌతికకాయానికి సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి.. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఒంగోలులో తెదేపా నేత వీరయ్య చౌదరి మంగళవారం హత్యకు గురైన విషయం తెలిసిందే.

దీంతో నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలుకు చేరుకున్న సీఎం చంద్రబాబు.. వీరయ్య చౌదరి అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. సీఎం వెంట మంత్రులు అనిత, ఆనం, డోలా, ఎంపీ మాగుంట, పలువురు ఎమ్మెల్యేలు ఉన్నారు.

# 'ఎవర్నీ వదిలిపెట్టం' - ప్రధాని మోదీ



జమ్ముకశ్మీర్‌లో పహల్గామ్ ప్రాంతంలో జరిగిన ఉగ్రవాద దాడిపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ, 'ఈ దాడి వెనుక ఉన్నవారిని ఎవరినీ వదిలిపెట్టం. వారిని చట్టం ముందు నిలబెడతాం' అని ప్రధాని మోదీ చెప్పారు. ఆయన ఉగ్రవాదం ఎప్పటికీ విజయం సాధించలేదని, భారత్ ఉగ్రవాదాన్ని శక్తివంతంగా ఎదుర్కొంటుందని ఆయన మునుపటి లెక్కలు మరింత బలపడతాయని స్పష్టం చేశారు.

**మరణించిన పర్యాటకుల కుటుంబాలకు ప్రధాని మోదీ సంతాపం...** ఈ దాడిలో మరణించిన పర్యాటకుల కుటుంబాలకు ప్రధాని మోదీ తన సంతాపాన్ని తెలిపారు. 'మేము గాయపడినవారికి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాము. బాధిత కుటుంబాలకు అన్ని విధాల సహాయం అందిస్తాం' అని ఆయన చెప్పారు. సౌదీ అరేబియాలో పర్యటనలో ఉన్న ప్రధాని, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అమిత్‌షా శీఘ్రంగా శ్రీనగర్‌కు వెళ్లి భద్రతా చర్యలను సమీక్షించారు.

**ఉగ్రదాడిపై జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా స్పందన...** ఈ ఉగ్రదాడిపై జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తీవ్రంగా స్పందించారు. 'ఈ దాడి ఒక పిరికిపందల చర్య' అని మనోజ్ సిన్హా పేర్కొన్నారు. ఉగ్రవాదుల ధోరణిని ఖండిస్తూ, 'వారు ఎక్కడున్నా ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదిలిపెట్టడం సాధ్యం కాదు' అని ఆయన అన్నారు. ఉగ్రవాదుల ఈ చర్యతో జమ్ముకశ్మీర్‌లో పరిస్థితి మరింత ఉద్రిక్తమవడం, పర్యాటకుల సురక్షితంగా ఉండాలన్న కఠినతనాన్ని కోరుకుంటున్నారని అందరూ అభిప్రాయపడ్డారు.




# ఏపీ టెన్త్ ఫలితాలు.. బాలికలదే పైచేయి

అమరావతి: ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 81.14 శాతం ఉత్తీర్ణత నమోదైంది. పరీక్షలకు మొత్తం 6,14,459 మంది విద్యార్థులు హాజరుకాగా.. వారిలో 4,98,585 మంది పాసైనట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఫలితాల్లో 93.90 శాతం ఉత్తీర్ణతతో పార్వతీపురం మన్యం జిల్లా అగ్రస్థానంలో ఉండగా.. అల్లూరి సీతారామరాజు జిల్లా చివరి స్థానంలో నిలిచింది. బాలికల్లో 84.09 శాతం, బాలురలో 78.31 శాతం పాసయ్యారు. 1,680 పాఠశాలలు శతశాతం ఉత్తీర్ణత సాధించాయి. మే 19 నుంచి 28 వరకు పదో తరగతి సప్లిమెంటరీ ఫలితాలు నిర్వహించనున్నారు.




జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. అయితే ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ మిలిటరీ అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. ఈ ఘటన తర్వాత పాక్ యుద్ధ విమానాలు కరాచీ నుంచి ఉత్తరాన ఉన్న వైమానిక స్థావరాలకు బయల్దేరినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ మేరకు ఎక్స్‌లో విమానాల ట్రాకింగ్ స్క్రీన్ షాట్లను నెటిజన్లు షేర్ చేస్తున్నారు. ఆ స్క్రీన్ షాట్ల ప్రకారం.. కరాచీలోని దక్షిణ ఎయిర్‌కమాండ్ నుంచి ఉత్తరం వైపుగా లాహోర్, రావల్పిండి సమీపంలోని స్థావరాల వైపుగా పాక్ ఎయిర్‌ఫోర్స్ విమానాలు బయల్దేరుతున్నాయి. రావల్పిండిలో పాక్‌కు అత్యంత కీలకమైన నూర్‌ఖాన్ బేస్ ఉంది. ఇది భారత్ సరిహద్దు సమీపంలో ఉన్న స్థావరం. ఒక రవాణా విమానం, నిఘా కార్యకలాపాలు, వీఐపీలను తరలించేందుకు వాడే విమానం ఆ పోస్టుల్లో కనిపించాయి. ఉగ్రదాడులు అనగానే పుల్వామా ఘటన గుర్తుకురాకమానదు. 2019లో జరిగిన ఆ దిగ్భ్రాంతికర ఘటనలో 40 మంది సైనికులు అమరులయ్యారు. దానిపై భారత్ నుంచి తీవ్ర స్పందన వచ్చింది. బాలాకోట్‌లోని జైషే మహమ్మద్ గ్రూప్ శిక్షణ శిబిరాలపై వైమానిక దాడులు నిర్వహించిన సంగతి తెలిసిందే. గత అనుభవాల దృష్ట్యా పాకిస్థాన్ అప్రమత్తమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలపై ఎలాంటి అధికారిక ధ్రువీకరణ లేదు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3గంటల సమయం సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యటకులను చుట్టుముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఘటన అనంతరం అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపు చేపట్టాయి. ఘటన నేపథ్యంలో ఎన్ఐఏ రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టింది. మరోవైపు ఉగ్రదాడి దృష్ట్యా దిల్లీలోనూ భద్రతను కట్టుదిట్టం చేశారు.

**పర్యటకులపై దాడి ఘటన.. స్పందించిన పాక్...** పహల్గాంలో జరిగిన దాడిపై పాకిస్థాన్ స్పందించింది. ఈ ఘటనతో తమకు ఎలాంటి సంబంధం లేదని వెల్లడించింది. ఈ మేరకు ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా అసిఫ్ మీడియాతో మాట్లాడారు.




జమ్మూకశ్మీర్‌లో 56 మంది విదేశీ ఉగ్రవాదులు ఉన్నారని భద్రతా సంస్థలు వెల్లడించాయి. వారిలో అత్యధికంగా లష్కరే తయ్యిబా ముఠా సభ్యులున్నారని పేర్కొన్నాయి. భద్రతా దళాలు నిర్వహిస్తున్న రికార్డుల ఆధారంగా ఈ విషయం వెల్లడవుతోంది. వారిలో 18 మంది జైషే మహమ్మద్, 35 మంది లష్కరే ముఠాలకు చెందినవారని వాటిని బట్టి తెలుస్తోంది. ముగ్గురికి హిజ్బుల్ ముజాహిద్దీన్‌తో సంబంధం ఉందని, వారు కూడా పాకిస్థాన్‌కు చెందినవారని భద్రతా సంస్థలకు చెందిన అధికారి ఒకరు వెల్లడించారు. ఇక 17 మంది స్థానిక ఉగ్రవాదులు ఉన్నారు. విదేశీ ఉగ్రవాదులతో పోల్చుకుంటే ఆ సంఖ్య తక్కువగా ఉంది. ఈ విదేశీ ఉగ్రవాదుల సంఖ్య ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. కశ్మీర్‌లో కొంతకాలం నుంచి పర్యాటకుల తాకిడి పెరిగిన నేపథ్యంలో ఉగ్రవాదులు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు భద్రతా దళాలు భావిస్తున్నాయి. పాకిస్థాన్ కేంద్రంగా ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్న 'లష్కరే తయ్యిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ దాడికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన ఉగ్రమూకలు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని తెలుస్తోంది. కాల్పుల అనంతరం సమీప అడవుల్లోకి పారిపోవడంతో భద్రతా సిబ్బంది గాలిస్తున్నారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3గంటల సమయం సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యటకులను చుట్టుముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఘటన అనంతరం అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపు చేపట్టాయి. ఘటన నేపథ్యంలో ఎన్ఐఏ రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టింది. మరోవైపు ఉగ్రదాడి దృష్ట్యా దిల్లీలోనూ భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇదిలా ఉంటే.. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్ర దాడిలో పాల్గొన్న ముగ్గురు టెర్రరిస్టుల ఊహాచిత్రాలను దర్యాప్తు బృందాలు విడుదల చేశాయి. వీరిని ఆసిఫ్ ఫౌజి, సులేమాన్ షా, అబు తాలాగా గుర్తించారు.




## పీఎస్ఆర్ ఆదేశాలతోనే నకిలీ ఆధారాలు సృష్టించారు.. రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు వెల్లడి

విజయవాడ: ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులకు విజయవాడలోని కోర్టు రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. ముంబయి నటి కాదంబరి జెత్వానీ కేసులో మంగళవారం పీఎస్ఆర్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. ఆయనకు మే 7 వరకు రిమాండ్ విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే, రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పీఎస్ఆర్ ఆదేశాలతో ఫోర్జరీ డాక్యుమెంట్లతో నకిలీ ఆధారాలు సృష్టించారని తేలింది. పీఎస్ఆర్ ఆంజనేయులే కేసు నమోదు చేయాలని కాంతిరాణా, విశాల్ గున్నికి చెప్పినట్లు రిపోర్టులో పేర్కొన్నారు. "పీఎస్ఆర్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు.

అలాంటి అధికారి సాక్ష్యాలు తారుమారు చేసే, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉంది. మహిళపై అక్రమ కేసు నమోదుకు అధికారులను ప్రభావితం చేశారు. కిందిస్థాయి అధికారులకు తప్పుడు దిశానిర్దేశం చేశారు" అని రిపోర్టులో పేర్కొన్నారు.

# మళ్లీ ప్రారంభమైన అన్నదమ్ముల సవాళ్లు..




అమరావతి: విజయవాడలో అన్నదమ్ముల సవాళ్లు మళ్లీ ప్రారంభమయ్యాయి. కేశినేని నాని, ఆయన సోదరుడు, ప్రస్తుత ఎంపీ కేశినేని చిన్ని మధ్య సోషల్ మీడియా వేదికగా వార్ నడుస్తోంది. బుధవారం ఎంపీ చిన్నిపై ఎక్స్‌లో విమర్శలు చేస్తూ నాని ట్వీట్ చేశారు. దీనికి ప్రతిగా సైకోలను పట్టించుకోవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీ చిన్ని ట్వీట్ చేశారు. కేశినేని నాని ట్వీట్.. చిన్ని తన కార్యాలయానికి ఎన్టీఆర్ పేరు తొలగించాలన్నారు. చిన్ని చేయని అక్రమ దందాలు లేవని.. ఇసుక వ్యాపారం, ఫ్లైయాష్, గ్రావెల్, భూదందాలు, పేకాట గృహాలు నడిపించారని, రేషన్ బియ్యం మాఫియా దగ్గర వసూళ్లు చేశారని ఆరోపించారు. చిన్ని కార్యాలయానికి ఎన్టీఆర్ పేరు తీసేసి చార్లెస్ శోభరాజ్ పేరు పెట్టుకోవాలని ప్రజల కోరిక అంటూ నాని ట్వీట్ చేశారు.

**నానికి చిన్ని కౌంటర్..** కేశినేని నాని చేసిన ట్వీట్‌కు ఎంపీ కేశినేని చిన్ని కౌంటర్ ట్వీట్ ఇచ్చారు. సోషల్ మీడియా రోడ్లపై మతి భ్రమించి ఓ సైకో తిరుగుతున్నారని, సోషల్ మీడియాలో కసి, పగ, ద్వేషంతో రగిలిపోతున్నారని పేర్కొన్నారు. విజయవాడ అభివృద్ధిపై ఆ సైకో విషం చిమ్ముతున్నారని, అలాంటి ట్వీట్?లకు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ ఎంపీ కేశినేని చిన్ని ట్వీట్ చేశారు. కాగా విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని తన సోదరుడు, ఎంపీ కేశినేని చిన్నిపై సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోయారు. చిన్ని సృష్టించిన బినామీ కంపెనీకి విశాఖలో ఏకంగా 60 ఎకరాలు పంపిణీ చేయడం ఏంటని సీఎం చంద్రబాబును ప్రశ్నించారు. మంత్రి నారా లోకేష్ పేరును ఎంపీ చిన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. మరోవైపు టీసీఎస్‌కు భూమి కేటాయించడాన్ని ఆయన ప్రశంసించారు. వైసీపీ తరపున విజయవాడ లోక్‌సభ స్థానానికి కేశినేని నాని.. తన తమ్ముడు కేశినేని చిన్నిపై పోటీ చేసి ఓడిపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ఆయన ప్రకటించారు. అప్పుడప్పుడు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ వార్తల్లో నిలుస్తున్నారు. అయితే తాజాగా రాజకీయంగా చిన్నిపై విరుచుకుపడడం తీవ్ర చర్చనీయాంశమైంది.




దిల్లీ: అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్‌లో ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిన బంగారం ధర బుధవారం కాస్త దిగొచ్చింది. 10 గ్రాముల పుత్తడి ధర దాదాపు రూ.3వేలు తగ్గింది. బుధవారం 11 గంటల సమయంలో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,700గా ఉంది. అటు వెండి ధర కూడా స్వల్పంగా తగ్గింది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.98,720గా ఉంది. మంగళవారం నాటి మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజీ ట్రేడింగ్‌లో జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్ ధర ఇంట్రాడేలో రూ.99,358 వద్ద సరికొత్త రికార్డును తాకిన సంగతి తెలిసిందే.

బుధవారం ఈ ధర కూడా తగ్గుముఖం పట్టింది. నేడు రూ.96,500 వద్ద ప్రారంభమైన ఈ ధర.. ఇంట్రాడేలో రూ.95,457 వద్ద కనిష్ఠాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్సు బంగారం ధర 3,320.40 డాలర్లు పలికింది. నిన్న ఈ ధర 3,467 డాలర్లు దాటింది. చైనాతో వాణిజ్య ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సానుకూల వ్యాఖ్యలు చేయడంతో అగ్రరాజ్య మార్కెట్లు లాభాలను దక్కించుకున్నాయి. డాలర్ విలువ కూడా బలపడుతోంది. ఈ పరిణామాలన్నీ బంగారం ధరపై ప్రభావం చూపించాయని నిపుణులు చెబుతున్నారు. "వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, అంతర్జాతీయ మార్కెట్లు పసిడి ధరను ప్రభావితం చేస్తున్నాయి.

సాంకేతికంగా చూస్తే.. రానున్న రోజుల్లో పుత్తడి మరింత దిగి రావొచ్చు" అని కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ కేడియా అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు ఏప్రిల్ 30న అక్షయతృతీయ నాటికి బంగారం ధరలు తగ్గకపోతే అమ్మకాలపై ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## రాష్ట్రస్థాయిలో నాలుగవ ర్యాంకు సాధించిన దండు శివ నాగ లక్ష్మి.

మైదుకూరు ఏప్రిల్ 23: కడప జిల్లా మైదుకూరు మండలం గొల్లపల్లె గ్రామానికి చెందిన దండు సాంబశివుడు మేధా జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకుని కుమార్తె దండు శివ నాగలక్ష్మి బుధవారం విడుదలైన 10వ తరగతి ఫలితాలలో రాష్ట్రస్థాయి నాలుగవ ర్యాంకు, మైదుకూరు నియోజకవర్గం స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది మైదుకూరు లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో పదవ తరగతిని



అభ్యసించింది. ఈ సందర్భంగా శివ నాగలక్ష్మి మాట్లాడుతూ ఐఐటీలో ర్యాంకు సాధించి తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తేవడమే తన లక్ష్యమని పేర్కొంది. ఇన్ని మార్కులు సాధించడానికి కారణమైన తన తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపింది.

### ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించిన ప్రొద్దుటూరు కాంగ్రెస్ కో ఆర్డినేటర్ ఇర్ఫాన్ బాషా

ప్రొద్దుటూరు ఏప్రిల్ 23: జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల దాడిని కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు నియోజకవర్గం కో ఆర్డినేటర్ ఇర్ఫాన్ బాషా ఖండించారు. దాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రఘాఢ సానుభూతి తెలిపారు. దాడిలో చనిపోయిన వారిలో ముగ్గురు తెలుగు వారు ఉండడం అత్యంత బాధాకరమన్నారు. దాడిలో




గాయపడిన వారికీ మెరుగైన వైద్యం అందించి అన్ని విధాలుగా అండగా ఉండాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. మనమందరం సమిష్టిగా ఇలాంటి దాడులను ఎదురుకోవలసిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకాకుండా అరికట్టాలని కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా డి సి ఎస్ ఆర్ ఉర్దూ పాఠశాల వార్షికోత్సవం

ప్రొద్దుటూరు ఏప్రిల్ 23: ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీలోని డి సి ఎస్ ఆర్ కాలనీలో ఉన్న ఎంపీపీ ఉర్దూ కళాశాల వార్షికోత్సవం సందర్భంగా బుధవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్ హాజరు అయి మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసే పిల్లల శక్తి సామర్థ్యాలను వెలికితీయాలని అప్పుడే మనకు మంచి ఫలితాలు వస్తాయని అలాగే తల్లితండ్రులు పిల్లల చదువుపై



శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. ఎంపీజే జిల్లా ప్రతినిధి ముక్తి యార్ అహ్మద్ మాట్లాడుతూ ఉర్దూ కళాశాలలో మంచి ఫలితాలు వస్తున్నాయని అలాగే కాంపౌండ్ వాల్ లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కాంపౌండ్ వాల్ ను అధికారులు గుర్తించి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే స్థానిక అధ్యక్షులు హస్సేన్ భాష, కార్యదర్శి రఫీ, ఉపాధ్యాయులు నజీమున్నీసా, షకీలా తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## కడప లో కొవ్వొత్తుల ర్యాలీ

కడప ఏప్రిల్ 23: నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా నివాస కార్యాలయం నుండి గోకుల్ సర్కిల్, మహాత్మ గాంధీ సర్కిల్, పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న వైయస్సార్ సర్కిల్ వరకు కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ %రాజు% సభ్యులు అంజాద్ భాషా, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, సీనియర్ నాయకులు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి లు జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో ఉగ్రవాద దాడిని ఖండిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన జరిపారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దుశ్చర్య కు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు ముఖ్య నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ ఉద్దేశ్యం

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, ఏప్రిల్ 23 : సమాజంలో ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే "ఉల్లాస్" కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్ వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జిల్లాలో రెండవ విడత "ఉల్లాస్" కార్యక్రమ నిర్వహణపై జిల్లా స్థాయి కమిటీ కన్వర్జెన్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో నిరక్షరాస్యతను సమూలంగా నిర్మూలించాలి అన్న ఉద్దేశ్యంతో ఉల్లాస్ అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ముందుకు నడిపిస్తోందన్నారు. ఇప్పటికే ఒక విడత ఈ కార్యక్రమం పూర్తికాగా 2వ విడత కార్యక్రమాన్ని గత నెల మార్చి నుండి సెప్టెంబర్ మాసం వరకు 6 నెలల.పాటు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఉల్లాస్ కార్యక్రమం కింద ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా మార్చడంలో భాగంగా వివిధ సామాజిక వర్గాల ప్రజలను ఎంపిక చేసి వారికి 6 నెలల పాటు ఆయా గ్రామాలు, వార్డుల లోనే అక్షర జ్ఞానాన్ని అందివ్వడం జరుగుతుందన్నారు. ఇందులో స్వయం సహాయక బృందం (ఎస్.హెచ్.జి) సభ్యులు, వంటవారు, సహాయకులు, ప్రభుత్వ రాత్రి వాచ్మెన్, ప్రభుత్వ సహాయక పాఠశాలలు, అంగన్వాడీ సహాయకులు/ ఆయాలు మరియు ఎన్ఆర్ఈజిఎస్ కార్మికులలో క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ అక్షరాస్యత సాధించడంపై దృష్టి సారించి ఈ కార్యక్రమం విమత్యంగా అమలు చేయబడుతోందన్నారు. 2025-26లో జిల్లాలో మొత్తం 33,132 మందికి అక్షరాస్యత లక్ష్యం నిర్దేశించడం జరగగా, అందుకు అనుగుణంగా లక్ష్యాన్ని చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కొన్నిచోట్ల మహిళలు సంతకం పెట్టలేని పరిస్థితి ఆయా సంఘాల్లో ఉందని, వారు సంతకం పెట్టేలా, చదవగలిగేలా చూడాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమం కింద ఆరు రోజుల పాటు సర్వే మొదలు పెట్టి నిరక్షరాస్యులను గుర్తించాల్సి ఉందని, సర్వే చేపట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. మే 54 తేదీ నుంచి సెప్టెంబర్ వరకు అక్షరాస్యత నేర్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, ఆదిశేషారెడ్డి, జిల్లా వయోజన విద్య డిడి వెంకట సుబ్బా రెడ్డి, డిపిఓ రాజ్యలక్ష్మి, డీఈఓ షంషుద్దీన్, ఐసిడిఎస్, జిఎస్ డబ్ల్యు ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పశు పోషణతో రైతులకు ఆర్థిక బలం

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, ఏప్రిల్ 23 : గ్రామీణ స్థాయిలో పశు పోషణ ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జేడీ డా.శారదమ్మ అధ్యక్షతన పశుసంవర్ధక శాఖ జిల్లాస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరై ఆ శాఖలో విభాగాల వారిగా సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచం అంతా పాడి, పశు సంపద పైనే ఆధారపడి జీవిస్తోందని పశుపక్ష్యాదులు, పెంపుడు జంతువుల సంరక్షణతోనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. పశుసంవర్ధక %c% పాడిపరిశ్రమ శాఖలను మరింత పటిష్టం చేసే దిశగా భారత ప్రభుత్వం నేషనల్ లైవ్స్టాక్ మిషన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. పాడి, పశు సంవర్ధక శాఖల ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని ఎన్.ఎల్.ఎం. పథకాను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని పశుసంవర్ధక శాఖ ద్వారా రైతులు ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లాలో కోడి గుడ్ల ఉత్పత్తి చాలా తక్కువ ఉందని, అలాగే మాంసం ఉత్పత్తులను కూడా జిల్లాలో అధికంగా పెంచాలన్నారు. మాంసం ఉత్పత్తికి జిల్లాలో అన్ని రకాల వనరులు పుష్కలంగా ఉన్నాయని ఆ దిశగా రైతులను, ఉత్పత్తి దారులను ప్రోత్సహించాలన్నారు. లైవ్ స్టాక్ మిషన్ ద్వారా జిల్లాలో మేలు రకమైన అనిమల్స్ జాతులు ఉత్పత్తి చేయాలన్నారు. జిల్లాలో పలు ఉత్పత్తికి అన్ని రకాల వనరులు పుష్కలంగా ఉన్నాయని పాల ఉత్పత్తిలో జిల్లా ముందంజలో ఉందని పాడి రైతులను ప్రోత్సహించాలన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా గ్రామీణ స్థాయిలో పశు పోషణ ద్వారా ఆర్థిక పురోగతి కొరకు జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం ద్వారా గొర్రెలు మరియు మేకల పెంపకం, కోళ్ళ పెంపకం, పందుల పెంపకం మరియు పశుగ్రాస, దాణా తయారీ లో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటించడం వంటి ప్రక్రియలను చేపట్టడం జరుగుతుందన్నారు. తద్వారా అసంఘటితంగా ఉన్న పశు సంవర్ధక రంగాన్ని వ్యవస్థీకృత రంగంలోకి తీసుకువచ్చి పాలు, గ్రుడ్లు, మాంసం ఉత్పత్తిని పెంచడం జరుగుతోందన్నారు. ఆయా ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ సౌకర్యాలు గ్రామీణ స్థాయిలో ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం ద్వారా గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా మినీ గోకులాలు, పౌల్ట్రీ, పాల ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కోసం అవసరం అయిన అనుకూలతలను నివేదించాలన్నారు. త్వరలో జిల్లా లెవెల్ కాంక్లేవ్ కూడా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ పథకం ద్వారా ఉపాధి కల్పన, వ్యవస్థాపకత అభివృద్ధి, ప్రతి జంతు ఉత్పాదకతను పెంచడం మరియు గొడుగు పథకం అభివృద్ధి కార్యక్రమం కింద మాంసం, మేక పాలు, గుడ్డు మరియు ఉన్ని ఉత్పత్తిని పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అదనపు ఉత్పత్తి, దేశీయ డిమాండ్లను తీర్చిన తర్వాత ఎగుమతి ఆదాయానికి కూడా సహాయ పడతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ, డ్వామా పీడీలు ఆనంద్ నాయక్, ఆదిశేషారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి, పశుసంవర్ధక శాఖ డిడిలు, ఏడీలు, పశు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదు

### జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీవ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, ఏప్రిల్ 23 : దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదని, జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు ఎస్పీ అశోక్ కుమార్, ఇంచార్జి డిఆర్వో వెంకటపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అలాగే వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని కమిటీ సభ్యులైన అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలో బాధితులకు పరిష్కారం అందించడం ఒక ఎత్తయితే.. భవిష్యత్తులో అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ దిశగా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. అలాగే నిమ్న వర్గాల ప్రజలపై వివక్ష, అఘాయిత్యాలు జరగకుండా పోలీసు, రెవెన్యూ యంత్రాంగం జరగకుండా చర్యలు చేపడుతోందన్నారు. దళితుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. గత సమావేశంలో చర్చించిన విషయాలలో చాలా అంశాలను పరిష్కరించామని, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై తదుపరి సమావేశం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గతంలో నమోదైన కేసుల స్థితిని కూడా ఒకసారి తిరిగేయాలని జిల్లా కలెక్టర్ కమిటీ సభ్యులను సూచించారు.

సామాజిక రుగ్మతలను దూరం చేసి.. అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ చేపడుతున్న చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు అన్ని మండలాల్లోని ఆయా ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా అవగాహనా పెంచాలన్నారు. సమాజంలో నేరాలను తగ్గించేలా, అట్రాసిటీ చర్యలకు పాల్పడితే పడే శిక్ష, కేసులు, సెక్షన్లు తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే పోక్సో చట్టం, బాల్య వివాహాలు నిరోధక చట్టం పైన ప్రజల్లో అవగాహన సదస్సులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బాల్య వివాహాలను అరికట్టే చర్యల్లో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ డివిజన్ల వారీగా ఆర్డీవోలు, డిఎస్పీలు మండల స్థాయి అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి.. ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు ఏమైనా ఉంటే కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం గత సమావేశంలో సంబంధిత కేసుల యాక్షన్ టేకెన్ రిపోర్టును అంశాలను.. సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి చదివి వినిపించగా ఆయా శాఖల నుండి హాజరైన విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని కడప, జమ్మలమడుగు, బద్వేలు డివిజన్ల ఆర్.డి.ఓ లు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, సంబంధిత డివిజన్ల డిఎస్పీలు, ఎస్సీ కార్పొరేషన్, కమిటీ సభ్యులైన సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన నేతన్నలు, కాలిపోయిన మగ్గాలకు నష్టపరిహారం చెల్లించాలి

కడప ఏప్రిల్ 23: దత్తతు తీసుకొన్న మంత్రి, చేనేత జౌళీ శాఖ మంత్రి, జిల్లా చేనేత జౌళీ శాఖ ఉన్నత అధికారులు ఇంత భారీగా నష్టపోయిన చేనేత కార్మికులకు కంటి చూపుకైన కనపడటం లేదని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం చేనేత రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీర భాస్కర్ తెలిపారు. నారా లోకేష్ మానవ వనరుల, ఐ.టి, శాఖ మంత్రి చేనేత రంగాన్ని దత్తత తీసుకున్నారని, యస్ సావితమ్మ బిసి సంక్షేమ శాఖ మంత్రి, చేనేత జౌళీ శాఖ మంత్రి, రేఖారాణి చేనేత జౌళీ శాఖ కమిషనర్ (అమరావతి) శ్రీకాంత్ ప్రభాకర్ చేనేత జౌళీ శాఖ జాయింట్ డైరెక్టర్, కన్నబాబు ఆర్డీవో, డి రాజారావు ఆర్ డి డి,కృష్ణా జిల్లా చేనేత జౌళీ శాఖ ఏ డి,వారందరికి సమాచారం పంపినా ఫలితం లేదన్నారు.కృష్ణాజిల్లా గూడూరు మండలం, కప్పలదొడ్డి గ్రామం, నెహ్రూ నగర్ ,గాంధీ బొమ్మ సెంటర్ దగ్గర ఉన్న చేనేత కుటుంబాలకు



చెందిన మగ్గాలు అగ్నిప్రమాదం జరిగి చేనేత కార్మికుల నష్టపోయారని తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగిన చేనేత కార్మిక కుటుంబాల వివరాలను చేనేత గుర్తింపు కార్డు మరియు ఆధార్ కార్డులను పంపడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని వారందరికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ అన్ని చేనేత జౌళీ శాఖ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## మహిళా సాధికార కమిటీ ఛైర్పర్సన్ గా దగ్గుబాటి పురందేశ్వరి

- హర్షం వ్యక్తం చేసిన విజయ రావు

ఒంగోలు::పార్లమెంటు మహిళా సాధికార కమిటీ ఛైర్ పర్సన్ గా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి నియమితులయ్యారు. 20 మంది లోక్ సభ, 10 మంది రాజ్యసభ సభ్యులతో ఏర్పాటైన కమిటీలో సభ్యులుగా విభిన్న పార్టీలకు చెందిన మహిళా ఎంపీలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి బి విజయ రావు దగ్గుబాటి పురందేశ్వరి కి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో... భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా రాష్ట్రంలో మొన్నటి సార్వత్రిక ఎన్నికలలో గణనీయమైన శాసనసభ




స్థానాలు గెలుచుకొని బిజెపి కి గట్టి పట్టుసాధించిపెట్టారని, వారి కృషి పట్టుదల మహిళ లకు స్ఫూర్తివంతమని, తెలుగింటి ఆడపడుచుగా... అటు పుట్టింటికి, మెట్టింటికి మరియు రాష్ట్రానికి వన్నె తెచ్చారని, మహిళలోకానికి ఆణిముత్యం, ఆదర్శ మహిళా నాయకురాలిగా... ఏ రంగంలో ఉన్నా తగిన గుర్తింపు తెచ్చుకోవటంలో ఆవిడ కు ఆవిడే సాటి అని, తండ్రి నందమూరి తారకరామారావు కు తగ్గ తనయ పురందేశ్వరి అని బి. విజయరావు ఈ సందర్భంగా కీర్తించారు.

### నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన - డా.నూకసాని బాలాజీ

కానుక ఏప్రిల్ 23 ఒంగోలు ప్రతినిధి నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి పై నిన్న రాత్రి దుండగులు కత్తులతో దాడి చేసి హత్య చేయడం అత్యంత దుర్మార్గపు చర్య అని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు %c% ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డా.నూకసాని బాలాజీ అన్నారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ... ముప్పవరపు వీరయ్య



చౌదరి అతి చిన్న వయసులోనే స్థానికంగా ఉండే ప్రజల కష్టాలను, వారి సమస్యలను పరిష్కరిస్తూ గ్రామంలో, మండలంలో, నియోజకవర్గంలో మంచి మనిషిగా, రాజకీయ నాయకుడిగా తెలుగుదేశం పార్టీలో గుర్తింపు తెచ్చుకున్నారని, వీరయ్య చౌదరి అకాల మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని అన్నారు.వీరయ్య చౌదరి హత్య చేసిన దుండగులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని, మరలా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పోలీస్ శాఖ వారికి విజ్ఞప్తి చేశారు.వీరయ్య చౌదరి గారి మరణం పట్ల చింతిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరయ్య చౌదరి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు.

# సుప్రీంకోర్టు, హైకోర్టులో అప్పీలు పెండింగ్ అంశాలపై ఖైదీలతో ముఖాముఖి



ప్రొద్దుటూరు ఏప్రిల్ 23 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశానుసారంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, డాక్టర్ సి.యామిని, సూచనల మేరకు సెక్రటరీ- మరియు-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ కడప పురుషుల కేంద్ర కారాగారమును మరియు ప్రత్యేక మహిళా కారాగారము ను విజిట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా హైకోర్టు దోషిగా నిర్ధారించినప్పటికీ, ఖైదీ ఇంకా భారత సుప్రీంకోర్టులో అప్పీల్ దాఖలు చేయని విషయం, ఖైదీలతో మాట్లాడుతూ శిక్ష నుంచి ఉపశమనం పొందేందుకు అర్హత ఉన్న ఖైదీలను గుర్తించడం, ఖైదీలు ఇంకా ఆపిల్ దాఖలు చేయని విషయాలు, ఖైదీలు శిక్షకాలంలో సగం లేక సగానికి పైగా జైల్లో ఉండి బెయిల్ ప్రార్థనను హైకోర్టు తిరస్కరించిన విషయాలు, ఖైదీల ముందస్తు విడుదలను రాష్ట్ర శిక్ష సమీక్ష బోర్డు తిరస్కరించి మరియు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా దాఖలు మొదలు అంశాలను వివరించడం జరిగినది. ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 వివరించారు. ఈ కార్యక్రమంలో కడప పురుషుల కేంద్ర కారాగార పర్యవేక్షణ అధికారి రాజేశ్వరరావు, ఉప పర్యవేక్షణ అధికారి పి.రమేష్ మరియు ప్రత్యేక మహిళ కేంద్రకారాగార ఇంచార్జ్ సూపరిండెంట్ శ్రీమతి భువనేశ్వరి, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది శ్రీమతి ఎమ్ చంద్రకాంతమ్మ, అసిస్టెంట్ లీగలై డిఫెన్స్ కౌన్సిల్ లు ప్రవీణ్ కుమార్, శ్రీమతి సౌజన్య, అక్బర్ అలీ, రవితేజ, పారా లీగల్ వాలంటీర్లు మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# మండలంలో అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## బాధ్యత వహించాలి ఎమ్మెల్యే నాగేశ్వరరావు



కానుక ఏప్రిల్ 23 వలేటివారిపాలెం ప్రతినిధి పేదలకు సంక్షేమం. అభివృది ఫలాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు మండలంలోని అంకభూపారం అయ్యవారిపల్లె గ్రామాల్లో గత వైసీపీ ప్రభుత్వ హయంలో ఉపాది నిదులు రూ.90' లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాలను బుధవారం ఎమ్మెల్యే ప్రారంబోత్సవం చేశారు. అంతేగాకుండా అంకభూపాలపురంలో పల్లెపండుగ కార్యక్రమంలో బాగం గా ఉపాది నిధులు రూ 10 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను, గోకులం హెడ్లు, గొర్రెలు హెడ్డును ఎమ్మెల్యే ప్రాంబించారు. అంతేగాకుండా 5 గురు రైతులకు ట్రాక్టర్ గొర్రుఅడ్డలు. ఒక రైతుకు రోటావేటర్, మరొక రైతుకు విత్తనాలు ఎదపెట్టోఅడ్డను ఎమ్మెల్యే నాగేశ్వరరావు రైతులకు పంపిణీ చేశారు ఇదే సందర్భంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజల నుండి ఫిర్యాదు వస్తే సహించే ప్రసక్తే లేదని కార్యాలయాల్లో సమయపాలన పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో. మండల పార్టీ అధ్యక్షుడు మాదాల చిన్న కాకుమాని హర్ష నాయకులు మంచాల పెద్ద కొండయ్య మంచాల కృష్ణ కూడలి భాస్కర్ పక్కకుమూరి వెంకట్రావు మంచాల మల్లికార్జున ఎల్లంపల్లి సుబ్బారావు వేమూరిరాజాగోగల వేణు డీలర్ పాలెట్ రవి ఫీల్డ్ అసిస్టెంట్ మంచాల మాలకొండ రాయుడు ఎల్లంపల్లి భరత్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి మెట్లకు మ్యాపింగ్ చేసే లాగిన్ ఇవ్వాలి:-ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు



కానుక ప్రతినిధి కొత్తపల్లి (ఏప్రిల్-23):- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు ఆన్లైన్ మాస్టర్ వేసే లాగిన్ ఫీల్డ్ అసిస్టెంట్లకు మాత్రమే ఇస్తే అన్ని గ్రూపులకు ఆన్లైన్ మాస్టర్ వేయటం ఆలస్యం అవుతుందని ఉపాధి మేట్లను మ్యాపింగ్ చేసి లాగిన్ ఇవ్వాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. స్వాములు డిమాండ్ చేశారు. బుధవారం నాడు చిన్న గుమ్మడాపురం గ్రామంలో ఉపాధి పనుల వద్దకు వెళ్లి కూలీలతో మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న గుమ్మడాపురం, పెద్ద గుమ్మడాపురం, సింగరాజుపల్లి, మూడు గ్రామాలు కలిసి ఒకే ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారన్నారు. ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ని తాత్కాలికంగా తొలగించారని గ్రామపంచాయతీలో కొంతమంది మేట్లకు మాత్రమే మ్యాపింగ్ చేసే ఆన్లైన్ మాస్టర్ వేయడానికి లాగిన్ ఇచ్చారు చిన్న గుమ్మడాపురం గ్రామంలో చిన్న స్వాములు మేటికి మాత్రం లాగిన్ ఇవ్వడం లేదు ఆ గ్రామంలో పనిచేస్తున్న కూలీలకు ఆన్లైన్ మాస్టర్ వేయడానికి సింగరాజుపల్లి నుండి రావడానికి ఆలస్యం అవుతుందని రెండవసారి ఫోటోకి మధ్యాహ్నం సమయం పడుతుందని, ఎండలు విపరీతంగా ఉన్న ఉపాధి కూలీలకు టెంట్లు గానీ, మెడికల్ కిట్లు గాని, మంచినీళ్లు గాని అందుబాటులో లేవు ఉపాధి కూలీలకు వడదెబ్బ తగిలితే ఎవరు బాధ్యత వహిస్తారని విమర్శించారు ఒకపక్క జిల్లా అధికారులు 11 గంటల లోపే ఉపాధి పనులు ముగించాలని చెప్తుంటే మేట్లకు మాస్టర్ లాగిన్ ఇవ్వకపోవడం వల్ల మధ్యాహ్నం వరకు పనిచేయవలసి వస్తుంది చేసిన పనులకు వారం వారం సక్రమంగా వేతనాలు చెల్లించాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్పష్టంగా చెప్తున్నా ఈ చట్టాన్ని అమలు జరపడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉపాధి మేట్లందరికి మేట్ మ్యాపింగ్ చేసి లాగిన్ లు ఇచ్చి 11 గంటల లోపే ఉపాధి పనులు ముగించేలాగా చర్యలు చేపట్టాలని పని ప్రదేశాలలో నీడ మెడికల్ కిట్లు మంచినీళ్లు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన సూర్యుడు, చిన్నస్వామి, సంసోన్, లలితమ్మ, ఎర్రన్న, రోజమ్మ ,దైవ జ్ఞానం, సుజాత, మునేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# మండల టాపరుగా బండి ఆత్మకూరు జడ్పీహెచ్ఎస్ ఎన్ .సుమంత్ 591 మార్కులతో ప్రథమ స్థానం

## బండిఆత్మకూరు మండలం లోని పదవ తరగతి ఫలితాలు ఉత్తీర్ణత శాతం 83%



నంద్యాల జిల్లా (కానుక ప్రతినిధి) ఏప్రిల్ 23 : బండిఆత్మకూరు మండలంలోని తొమ్మిది ప్రభుత్వ పాఠశాలలో బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో మొత్తం 431 మందికి గాను 356 మంది ఉత్తీర్ణత సాధించారని, మొత్తం ఉత్తీర్ణత శాతం 83% సాధించారని ఎంఈఓ యశోద, మోహన్ రెడ్డిలు తెలిపారు. వారు మాట్లాడుతూ.. జడ్.పి.హెచ్.ఎస్ బండి ఆత్మకూరు 74 మందికి 65 ఉత్తీర్ణత శాతం 88%, జడ్పీహెచ్ఎస్ ఈర్నపాడు 60 మందికి 59 మంది ఉత్తీర్ణత శాతం 98%, జడ్.పి.హెచ్.ఎస్ లింగాపురం 23 మందికి 21 మంది ఉత్తీర్ణత శాతం 91%, జడ్పీహెచ్ఎస్ సింగవరం 18 మందికి 11 మంది ఉత్తీర్ణత శాతం 61%, జడ్.పి.హెచ్.ఎస్ నారాయణపురం 37 మందికి 25 మంది ఉత్తీర్ణత శాతం 68%, జడ్పీహెచ్ఎస్ ఎర్రగుంట్ల 32 మందికి 18 మంది ఉత్తీర్ణత శాతం 56%., ఏపీ ఎంఎస్ 92 మందికి 87 శాతం 95%., కేజీబీవీ 38 మందికి 34 మంది ఉత్తీర్ణత 90%, జడ్పీహెచ్ఎస్ సంతజూటూరు 52 మందికి 36 ఉత్తీర్ణశాతం 70%, మండల టాపరుగా జడ్పీహెచ్ఎస్ బండి ఆత్మకూరు ఎన్ సుమంత్ 591 మార్కులతొ ప్రథమ స్థానం , జడ్పీహెచ్ఎస్ ఎర్రగుంట్లకు చెందిన ఎన్ శృతి 584 మార్కులు ద్వితీయ స్థానం, జడ్.పి.హెచ్.ఎస్ ఈర్ణ పాడుకు చెందిన వి. కావేరి 580తృతీయ స్థానం సాధించిందని తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

# సివిల్స్ లో సత్తాచాటిన చెంచునారాయణ మనవడు కౌశిక్

కానుక ఏప్రిల్ 23 కందుకూరు ప్రతినిధిస్థానిక 20 వ వార్డు టిడిపి అధ్యక్షులు వడ్లమూడి చెంచునారాయణ మనవడు కౌశిక్ నరసింహ సివిల్స్ లో సత్తా చాటారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు. రెండవ ప్రయత్నంలోనే 225 ర్యాంకును కైవసం చేసుకున్నారు . కౌశిక్ నరసింహ చిన్నతనం నుండి చదువులలో చురుకుగా ఉండడంతోనే ఈ ఘనత సాధించినట్లు తెలిపారు. కౌశిక్ కందుకూరి వాసి కావడం గర్వించదగ్గ విషయమని పలువురు తెలిపారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటే విద్యార్థులు ఏదైనా సాధించవచ్చు అని కౌశిక్ నిరూపించారని వారు పేర్కొన్నారు. కౌశిక్ రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం తను వంతు కృషి చేయాలని కోరారు. కందుకూరు పట్టణ ప్రజల తరఫున ఆయనకు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పలువురు పట్టణ వాసులు శుభాకాంక్షలు తెలిపారు.



ANNU KOUSIK NARASIMHA
11-2-2024

# వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాల్సిందే నినదించిన మహిళామూర్తులు

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై దగ్గరిల్లిన కడప నగర పుర వీధులు

## వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున మహిళల ర్యాలీ

## పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపందల చర్య

## మృతులకు నివాళులర్పించిన జేఏసీ వక్ఫ్ పరిరక్షణ కమిటీ నాయకులు





కానుక ప్రతినిధి కడప(ఏప్రిల్-23):-వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా కడప నగర పురవీధులు దద్దరిల్లాయి సవరణ బిల్లుకు వ్యతిరేంగా నినాదాలు చేస్తూ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బుధవారం కడప నగరంలోని అల్మాస్పేట సర్కిల్ నుండి మట్టి పెద్ద పులి, వన్ టౌన్ సర్కిల్, గోకుల్ సర్కిల్, ఏడు రోడ్ల సర్కిల్ వరకు పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ వక్ఫ్ నల్ల చట్టాన్ని వెనక్కి తీసుకోవాల్సిందే అనే నినాదిస్తూఎండను సైతం లెక్కచేయకుండా చిన్న పెద్ద అనే తేడా లేకుండా పెద్ద ఎత్తున మహిళలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా పిలుపులో భాగంగా వక్ఫ్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వ్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ అనంతరం ఏడు రోడ్ల సర్కిల్లో జరిగిన సభలో సభ నిర్వహించారు ఈ సభకు హెల్పింగ్ ఉమెన్ ఆప్ కి ఆవాజ్ జిల్లా కన్వీనర్ రిజ్వానా, జామియతుస్సాలిహాత్ మదరస తస్లీమ్,నాజీమా మద్రాస ఫాతిముతుజ్జార పర్వీన్, జహీరా రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు తస్లీమ్, సిపిఐ జిల్లా కమిటీ సభ్యురాలు భాగ్యమ్మ, వైఎస్ఆర్సిపి మహిళా భాగం, ఎస్ డి పి ఐ నాయకురాలు సోఫియా ఖానం, సాజియా, పీస్ స్కూల్ జుబైదా లు మాట్లాడుతూ, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత అనేక నల్ల చట్టాలను తీసుకువచ్చి ప్రజలను నానా తిప్పలు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాబ్రీ మసీదు విధ్వంసం నుండి త్రిపుల్ తలాక్ హిజాబ్ ఇప్పుడు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకొచ్చి ముస్లింలను అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని వారు ఆవేదనను వ్యక్తం చేశారు. ఇది లౌకిక ప్రజాస్వామ్య దేశమని అన్ని మతాలు అన్ని కులాలు కలిసిమెలిసి ఉంటాయని గుర్తు చేశారు. వక్ఫ్ సవరణ పేరుతో దేవుని పేరుతో ఎవరో ముస్లిం మత పెద్దలు ఇచ్చినటువంటి భూములు కాజేయాలని మోడీ కన్ను పడి ఈ భూములను మోడీ వారసులకు కట్టబెట్టాలని చూస్తున్నారని మోడీ నీ కథలు సాగవని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలప్పుడు ముస్లింలు రెండో కన్ను లాంటి వాళ్ళని చవితి కన్నీళ్లు పెట్టుకొని మా ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత మా భూములను కేంద్ర ప్రభుత్వానికి కట్టబెట్టడం కోసం పార్లమెంటులో ఓటు వేయించి ముస్లింలను మోసం చేశారని టిడిపి ప్రభుత్వం ముస్లింల ద్రోహి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు రంజాన్ ఇఫ్తార్ ఇందులో ఒక మాట చెప్పి రంజాన్ అనంతరం వక్ఫ్ సవరణ బిల్లుకు సపోర్టుగా ఓటు వేయటం నీకు సిగ్గుగా లేదా అని వారు రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలో బిజెపితో తెగదుంపులు తెంచుకొని బయటపడినప్పుడే మీకు భవిష్యత్తు ఉంటుందని వారు హెచ్చరించారు. మృతి చెందిన వారికి నివాళి జమ్మూ కాశ్మీర్ లోని, పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రవాద దాడిని పిరికిపంద చర్య అని, దీన్ని ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని మృతి చెందిన వారికి ఏడు రోడ్ల సర్కిల్లో నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ అహ్మద్ బాబు బాయ్, కో కన్వీనర్ సయ్యద్ సలావుద్దీన్ మాట్లాడుతూకేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేతగానితనం కారణంగానే ఉగ్ర దాడులు జరుగుతున్నాయని ఆక్షేపించారు. ఉగ్రవాదులు ఎక్కడో దాక్కొని అమాయకులైనటువంటి ప్రజలపైన తుపాకీ తూటాలు ఎక్కువ పెట్టడం నీతిమాలిన చర్య అని విరుచకబడ్డారు. మానవత్వం ఉన్న వారెవరు ఇలాంటి చర్యలు చేపట్టరని మృతి చెందిన వారందరికీ వక్ఫ్ పరిరక్షణ కమిటీ (జేఏసీ) నివాళులర్పిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నగర కన్వీనర్ మౌలానా జాకీర్ హుస్సేన్, కో కన్వీనర్లు మహిళలు కాంగ్రెస్, సిపిఐ, ఆర్ సి పి, ఎస్ డి పి ఐ, వైఎస్ఆర్ సి, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, లౌకిక ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పహల్గామ్ దాడి వెనుక పాకిస్థాన్ కుట్ర:- తీవ్రంగా ఖండించిన మౌలానాలు

## పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన ప్రముఖ మౌలానాలు

## దాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని ఆరోపణ

## ఉగ్రవాద చర్యలు ఇస్లాం బోధనలకు పూర్తిగా విరుద్ధమని స్పష్టీకరణ

## బాధితులకు సంఘీభావం తెలుపుతూ, దోషులపై కఠిన చర్యలకు తీసుకోవాలని ప్రభుత్వానికి పిలుపు

## ప్రజలు శాంతియుతంగా ఉండాలని, ఘటనను మతానికి ముడిపెట్టవద్దని విజ్ఞప్తి




కానుక ప్రతినిధి న్యూఢిల్లీ(ఏప్రిల్-23):-జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ సమీపంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఇద్దరు ప్రముఖ మౌలానాలు తీవ్రంగా ఖండించారు. ఈ దారుణానికి పాకిస్థాన్ మద్దతుతో నడుస్తున్న ఉగ్రవాద సంస్థలే కారణమని వారు ఆరోపించారు. పహల్గామ్ సమీపంలోని బైసరన్ లోయలో పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపిన ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ దాడిని ఆల్ ఇండియా ముస్లిం జమాత్ (ఏఐఎంజే) జాతీయ అధ్యక్షుడు మౌలానా షహబుద్దీన్ రజ్వీ బరేల్వీ తీవ్రంగా ఖండించారు. ఇది ఇస్లాంకు, మానవత్వానికి వ్యతిరేకంగా జరిగిన కుట్ర అని ఆయన అన్నారు. పేర్లు అడిగి మరీ దాడి చేయడం ఇస్లాం బోధనలకు పూర్తిగా విరుద్ధమని, ఏ మతమూ ఇలాంటి హింసను అనుమతించదని స్పష్టం చేశారు.ఉగ్రవాద సంస్థలకు ఇస్లాంతో ఎలాంటి సంబంధం లేదని, పాకిస్థాన్ వాటికి ఆశ్రయం కల్పిస్తూ, మద్దతునిస్తోందని మౌలానా షహబుద్దీన్ ఆరోపించారు. ఈ దాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని, ఉగ్రవాదం విషయంలో ఆ దేశ నిజస్వరూపాన్ని ఐక్యరాజ్యసమితి వేదికగా భారత్ బయటపెట్టాలని ఆయన కోరారు. మతం పేరుతో అమాయకులను లక్ష్యంగా చేసుకోవడం దారుణమని, భారతీయ ముస్లింలు ఈ ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారని, బాధితుల కుటుంబాలకు అండగా నిలుస్తారని తెలిపారు. ఇస్లామిక్ సెంటర్ ఆఫ్ ఇండియా అధిపతి మౌలానా ఖలీద్ రషీద్ ఫరంగీ మహాలీ కూడా ఈ దాడిని ఖండించారు. ఉగ్రవాదానికి ఎలాంటి పరిస్థితుల్లోనూ ఆస్కారం లేదని స్పష్టం చేశారు. బాధితుల కోసం తమ మదర్సాలో ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. దోషులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు శాంతియుతంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనను ఏ మతానికీ, వర్గానికీ ముడిపెట్టవద్దని, ఉగ్రవాది కేవలం ఉగ్రవాదేనని ఆయన అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తాము ఎప్పుడూ దేశ ప్రజలతో కలిసి పోరాడుతామని ఆయన పునరుద్ఘాటించారు.

# నందికొట్కూరు పట్టణంలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని కోరుతూ ముస్లిం జేఏసీ, వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు కలిసి భారీ ర్యాలీ


కానుక ప్రతినిధి నందికొట్కూరు (ఏప్రిల్-23):-నంద్యాల జిల్లా, నందికొట్కూరు పట్టణంలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును రద్దు చేయాలని ముస్లిం జేఏసీ నాయకులు, వామపక్ష పార్టీలు కాంగ్రెస్, సిపిఐ, సిపిఐ ఎంఎల్, వైఎస్ఆర్సిపి, తదితర పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నందికొట్కూరు నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు టి.షాజహాన్ బేగం, ముస్లిం జేఏసీ అధ్యక్షుడు అబుబకర్, సిపిఐ పార్టీ నాయకులు రఘురాంమూర్తి, ఎం. రమేష్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు పి. వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు కేవి.రమణ లు మాట్లాడుతూ ఈ ర్యాలీల వల్ల, ధర్నాల వల్ల మోడీ కి చీమకుట్టినంత కూడా బాధలేదని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు వెంటనే రద్దు చేయాలని లేని పక్షాన ముస్లిం మైనార్టీ ఎంతవరకు ఉందో అంతవరకు భారతదేశపు కొనల నుండి ర్యాలీగా రైలు పట్టాల వలె ఢిల్లీ వరకు కదిలి మోడీ బయటికి వచ్చి సమాధానం చెప్పే వరకు పోరాడటం అని తెలియజేశారు. మరి ముఖ్యంగా ప్రధానమంత్రి అయిన మోడీ కి ఎర్రకోటలో జెండా ఎగరవేసే హక్కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. మొట్టమొదటిగ బ్రిటిష్ వారితో తిరుగుబాటు చేసిన మొట్టమొదటి వ్యక్తి మన టిప్పుసుల్తాన్ అని ఆయన ముస్లిం మైనార్టీ కి చెందిన వారే అని గుర్తు చేశారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, సిపిఐ సిపిఎం పార్టీ నాయకులు, ముస్లిం మైనార్టీ సోదరులు, మహిళలు, భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్



యాక్షన్ కమిటీ కన్వీనర్ మౌలానా రఫిక్, జమాతే జేఏసీ కో కన్వీనర్ మౌలానా మహబూబ్ బాషా, జేఏసీ నాయకులు అబుబకర్, సలాం ఖాన్, నందికొట్కూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తేనే.నాగరాజు, జూపాడుబంగ్లా మండలం నాయకులు మౌలాలి, పాములపాడు మండలం అధ్యక్షుడు ఎస్.షేక్షావలి, ఉస్మాన్ భాష, సికిందర్, మధు, రజితతదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## దర్జాగా స్కూటీ కి ఛార్జింగ్


కానుక ఏప్రిల్ 23 వలేటివారిపాలెం ప్రతినిధి రౌతు మౌనం వహిస్తే గుర్రం మూడు కాళ్లు మీదుగా నడిచినట్లు ఉంది.వలేటివారి పాలెం ఎంజిఎన్ఆర్ఇజిఎస్కార్యాలయములో ఓ సిబ్బంది మోటార్ సైకిల్ కు చార్జింగ్ చేసుకుంటున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో విద్యుత్



ను దర్జాగావినిగించుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ఆర్థిక లోటు ఉంది. వివిధ ప్రభుత్వ కార్యాలయంలుసంవత్సరాలు తరబడి చెల్లించడం లేదు.

## 10వ తరగతి ఫలితాలలో కందుకూరు నారాయణ ఒలింపియాడ్ విద్యార్థుల ప్రతిభ

కానుక ఏప్రిల్ 23 కందుకూరు అర్బన్ ప్రతినిధిస్థానిక కందుకూరు లోని కోవూరు రోడ్డు లోని నారాయణ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు 10వ తరగతి ఫలితాలలో అత్యంత ప్రతిభ ను కనబరిచారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు అనురూప్ 592మార్కులు శ్రీ చరిత 590మార్కులు జె. అఖిల్ 590మార్కులు సాధించారు. అంతే కాకుండ



అత్యధిక అవరేజ్ 553.4మార్కులు సాధించారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల ను నారాయణ పాఠశాలల ఏ జీ యమ్ పెద్దిరెడ్డి , క్లస్టర్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి , ప్రిన్సిపాల్ ఎస్ కె యమ్ సుభాని ఉ పాధ్యాయని, ఉపాధ్యాయులు అభినందనలు తెలియ జేశారు.

## జమ్మూ కాశ్మీర్ లో ఉగ్ర దాడులు తీవ్రంగా కలచివేసింది... ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం. కానుక ప్రతినిధి శ్రీకాకుళం జిల్లా 23/04/25 టూరిస్ట్ లపై టెర్రరిస్ట్ ల దాడులను ఖండిస్తున్నాం.మృత్తుల కుటుంబాల కు సంఘీభావంగా క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే.నిన్న జమ్మూ కాశ్మీర్ పహల్ ఘామ్ లో పర్యాటకులపై తీవ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పాతపట్నం నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు మామిడి గోవిందరావు అన్నారు,మృతుల కుటుంబా లకు సంఘీభావంగా ఈరోజు హిరమండలం మండలం,మర్రిగూడ గ్రామంలో క్రొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు,టూరిస్ట్ లపై టెర్రరిస్ట్ లు దాడిచేయడం తీవ్రంగా కలచివేసిందన్నారు.

## ఉన్నంతలో తోటి వారికి సేవ చేయాలి

సత్యనారాయణపురం: ఉన్నంతలో తోటి వారికి సేవ చేయాలని ఏపీయూడబ్ల్యూజే అర్బన్ అధ్యక్షుడు చావా రవి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజ్ చెప్పారు. ఎస్ ఎస్ ఎస్ కమ్యూనికేషన్స్ ఆధ్వర్యంలో బుధవారం సత్యనారాయణపురం ఎన్ ఆర్ పి రోడ్ లోని రాజన్ కిల్లి షాప్ వద్ద మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా



ముఖ్య అతిథులు రవి, జయరాజ్ మాట్లాడుతూ ఏటా వేసవిలో గత పదేళ్లుగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న నిర్వాహకుల సేవలను అభినందించారు. ఎండలు మండుతున్న తరుణంలో బాటసారులకు ఎంతో ఉపయుక్తంగా చలివేంద్రం ఉంటుందని చెప్పారు. కార్యక్రమం లో ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు షేక్ బాబు, యూనియన్ అర్బన్ కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు,, ఎక్సిటల్ ఏపీ ఇన్చార్జ్ ప్రవీణ్, ప్రభాకర్, గాంధీ, అమర్, శ్యాం తదితరులు పాల్గొన్నారు

## 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో అంజలి ట్యూషన్ విద్యార్థుల ప్రతిభ

కానుక ఏప్రిల్ 23 కందుకూరు అర్బన్ ప్రతినిధి కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్ లో గల అంజలి ట్యూషన్స్ నందు విడుదలైన పదవ తరగతి ఫలితాలలో మంచి ఫలితాలు సాధించినట్లు గౌరవ సలహాదారు కాశీరత్నం తెలియజేశారు ట్యూషన్ నందు జూన్ నుండి శిక్షణ పొందిన 12 మంది విద్యార్థులలో 5 మందికి 500 పైన మార్కులు సాధించి నూరు శాతం ఉ త్తీర్ణత సాధించారు ట్యూషన్స్ నందు 552 మార్కులతో మేఘన ప్రథమ స్థానంలోనూ,551 మార్కులతో ఫర్హీన ద్వితీయ స్థానమును సాధించినది. 520 మార్కులు స్ఫూర్తి 515 మార్కులు షేక్ హసీనా 511 మార్కులు షేక్ ఆఫ్రిన్, గణితము నందు ఆఫ్రిన్ కు వందకు వంద మార్కులు రావడం జరిగినది. మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపాల్ బి విజయ, సలహాదారులు హజరత్ అయ్యా అభినందనలు తెలియజేశారు.

## సహజ సిద్ధంగా పండించే ఆహార ఉత్పత్తుల తిందాం






పాతపట్నం. కానుక ప్రతినిధి శ్రీకాకుళం జిల్లా 23/04/25పాతపట్నం మండలం లో మెట్టిపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందరూ కలిసి గ్రామంలో సహజ సిద్ధంగా పండించే ఆహార ఉత్పత్తులు ను తినడం మంచిది అని తెలియచేస్తూ గ్రామంలో అందరికీ వివిధ రకాలు అయిన ప్రకృతి నుండి పండించే ఆహార పదార్థాలను ( బెల్లం, వేరుశెనగ,కొర్రలు,కారం,రాగులు, చింతపండు,) వంటి పదార్థాలను తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరించారు.దీనిలో భాగంగా అడిషనల్ డి పి ఎం ( ధనుజయ్ రావు గారు మాట్లాడుతూ ప్రతి ఒకరు ప్రకృతి వ్యవసాయం చేస్తూ మంచి ఆరోగ్యము అయిన ఆహారాన్ని తీసుకోవాలి అని గ్రామంలో రైతులకు, మహిళా సంఘాలకు వివరించారు.బయట నుండి కొనుకొని తినడం కన్నా మన ఆరోగ్యం బాగుండడం కోసం మనమే సహజంగా ఎటువంటి రసాయనాలు, కెమికల్స్ లేకుండా పంటలు పండించుకొని ఆరోగ్యం కాపాడుకోవాలి అని వివరించారు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆహార పదార్థాలను తినడం వల్ల చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలు, అలాగే ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తీసుకోవాలి అని హెల్త్ అండ్ న్యూట్రిషన్ రేణుక తెలిపారు. అలాగే ఆ గ్రామంలో ఉన్న కొంతమంది రైతులు తమ సొంతంగా వేసుకున్న న్యూట్రి గార్డెన్స్ పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి పి ఎం ( ధనుంజయ గారు), ట్రైనింగ్ ఎన్.ఎఫ్.ఎ గోవిందరెడ్డి, మార్కెటింగ్ ఎన్.ఎఫ్.ఎ శివాజీ, ఎంఎంటిఎల్ (సువర్ణ రాజు), ఎం టి (సంజీవరావు),హెల్త్ న్యూట్రిషన్ రేణుక , కమ్యూనికేషన్ శ్రావ్య, ఐ సి ఆర్ పి భారతి, గ్రామంలో రైతులు, ప్రీ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## బుధవారం ప్రకటించిన 10వ తరగతి పరీక్షల్లో సిద్ధార్థ పాఠశాల విజయభేరి

### 592 మార్కులు సాధించిన వర్షాలు అభినందించిన గొర్రె పాటి రామారావు



కానుక ఏప్రిల్ 23 కందుకూరు ప్రతినిధి బుధవారంప్రకటిం చిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో సిద్ధార్థ వారి "విజయభేరి" 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించిన సిద్ధార్థ ఆణిముత్యం అనుమాల. వర్షను సిద్ధార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ జి రామారావు, సిద్ధార్థ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిబాబు అధ్యాపక బృందం అభినందించారు. 550 కి పైగా మార్కులు సాధించిన మా ఆణిముత్యాలు 22 మంది, 500 కి పైగా మార్కులు సాధించిన మా విద్యార్థులు 36 మంది, ప్రతి ఇద్దరిలో ఒక్కరు 500 కు పైగా మార్కులు సాధించారు. విద్యార్థులందరికీ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ జి. రామారావు మాట్లాడుతూ, "ఈ సంవత్సరం మా విద్యార్థులు సాధించిన విజయం మమ్మల్ని ఎంతో సంతోషానికి గురి చేసింది. వారి యొక్క అకుంఠిత దీక్ష, క్రమశిక్షణ మరియు మా సిబ్బంది నిరంతర ప్రోత్సాహం ఈ అద్భుతమైన ఫలితాలకు కారణమయ్యాయి. ప్రతి ఒక్క విద్యార్థి తమ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకుని విజయపథంలో పయనించడం మాకు గర్వకారణం." అని అన్నారు. సిద్ధార్థ విద్యాసంస్థలు భవిష్యత్తులో కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి విజయానికి తోడ్పాటునందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తువిజయం సాధించిన విద్యార్థులందరికీ మా హృదయపూర్వక అభినందనలు." అని అన్నారు.

## మర్రిపూడి మండలంలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 99.6% మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలలు...



అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను అభినందించి శు భాకాంక్షలు తెలియజేసిన మండల విద్యాశాఖ అధికారి ఇ.వి రంగయ్య...కానుక ఏప్రిల్ 23 కొండేపి ప్రతినిధి మర్రిపూడి మండలం లో 10వ తరగతి పరీక్ష ఫలితాలలో 99.6% శాతం మార్కు సాధించిన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులు 296 మందికి గాను 295 మంది ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాశాఖ అధికారి ఇ.వి రంగయ్య తెలియజేశారు, మండలంలో కాకర్ల జడ్పీ హైస్కూల్ కు చెందిన యు.నిహారిక తండ్రి ఆంజనేయులు 586 మార్కులు మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది, ద్వితీయ స్థానంలో తులసి తండ్రి గోపాల్ 581 మార్కులు సాధించింది,తృతీయ స్థానంలో ఎం.ప్రత్యూష తండ్రి కోటిరెడ్డి 571 సాధించింది,ఈముగ్గురు విద్యార్థినిలు కాకర్ల జడ్పీ హైస్కూల్ కు సంబంధించిన వారు కావడం ఆయా పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఎంఈఓ అభినందించారు, మండలంలో పాఠశాలల వారీగా వివరాలు వెల్లడించిన ఎంఈఓ రంగయ్య,మర్రిపూడి 82 మందికి గాను 81 మంది పాసయ్యారు, ఒక్క విద్యార్థి మాత్రమే లెక్కలు సబ్జెక్టులో ఫెయిల్ అయ్యారని తెలిపారు, గార్ల పేట 30 మంది, కాకర్ల 63 మంది, కూచిపూడి 16, తంగెళ్ళ 33 మంది, కేజీబీవీ 31 మంది, కాకర్ల దీప్సిక ప్రైవేట్ విద్యాసంస్థ 41 మంది, మొత్తం 296 మంది గాను 295 మంది ఉత్తీర్ణత సాధించారు, 99.6% పర్సంటేజ్ నమోదయిందని ఎంఈఓ తెలియజేశారు,ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించడం సంతోష దాయకమని ఆయా పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఎంఈఓ రంగయ్య, ఈ సందర్భంగా మండల కేంద్రమైన మర్రిపూడి జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాలలో అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థినిలకు ఎంఈఓ రంగయ్య, ప్రధానోపాధ్యాయులు రెబ్బ వెంకటేశ్వర్లు,విద్య కమిటీ చైర్మన్ ఉప్పు సాయిబాబు,వైస్ చైర్మన్ గురిజాల రోజు మేరీ,ఉ పాధ్యాయినీ ఉపాధ్యాయులు,గురిజాల పల్లవి 573 మార్కులు, సిహెచ్ అర్చన 565, గురిజాల దీపిక 568 మార్కులు సాధించిన సందర్భంగా స్వీట్లు తినిపించి,శుభాకాంక్షలు తెలియజేశారు,ఈకార్యక్రమంలో శాంతి ఆంధ్ర పత్రిక ఎడిటర్ గురిజాల బాబురావు,విద్యార్థుల తల్లిదండ్రులు, పలు పత్రికలకు సంబంధించిన జర్నలిస్టులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన : కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ..!!



కానుక ఏప్రిల్ 23 కావలి డివిజన్ ఇంచార్జ్జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉ గ్రవాద దాడిని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను హేయమైన చర్యగా అభివర్ణించిన ఎమ్మెల్యే "ఇటువంటి కిరాతక చర్యలు భారత ప్రజల సమైక్యతను, ధైర్యాన్ని ఎన్నటికీ దెబ్బతీయలేవు" అని స్పష్టం చేశారు.ఈ దాడికి బాధ్యత వహిస్తున్న ఉ గ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.ఈ సందర్భంగా దేశ ప్రజల ఐక్యతకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కావలి నియోజకవర్గం తోడ్పాటు నిలుస్తుందని ఆయన పునరుద్ఘాటించారు.ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన నెల్లూరు జిల్లా,కావలి పట్టణానికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ గారికి ప్రగాఢ సంతాపం తెలిపారు. కావలికి చెందిన ఒక యువకుడ్ని కోల్పోవడం చాలా బాధగా ఉందని.. మృతుడు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని వ్యక్తం చేశారు.రేపు గురువారం కావలి పట్టణంలో జరిగే అంతిమయాత్రలో తాను కూడా పాల్గొంటానని,కావలి ప్రజలు కూడా పాల్గొని ఆ కుటుంబానికి మనో ధైర్యం కల్పించాలని ఆకాంక్షించారు

## లైసెన్సులు పొందిన తదుపరి వాహనాలు నడపాలి ఆర్టీవో

కానుక ఏప్రిల్ 23 కందుకూరు ప్రతినిధికందుకూరు ప్రాంతీయ రవాణాశాఖ అధికారి టి.వి.యన్ లక్ష్మీ ఆధ్వర్యం లో పామూరు బస్టాండ్ సర్కిల్ నందు వాహనములపై స్పెషల్ డ్రైవ్ బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా. కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి చెన్నూరి రాంబాబు వాహన చోదకులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించి అదేవిధంగా వాహనముల ధ్రువపత్రాలను పరిశీలించారుస్పెషల్ డ్రైవ్ లో భాగంగా సీటు బెల్ట్ లేకుండా ప్రయాణం చేయుచున్న 2 మోటారు కార్ వాహనములను, పరిమితిని మించి ప్రయాణం చేయుచున్న 2 ఆటో రిక్షాలకు మరియు ఒక గూడ్స్ వాహనములకు డ్రైవింగ్ లైసెన్స్ లేని కారణముగా కేసు నమోదు చేశారు ఈకార్యక్రమంలో భాగంగా ప్రాంతీయ రవాణశాఖాధికారి టివియన్ నాగ లక్ష్మీవాహనచోదకులకు రహదారి భద్రత పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు



పాటించాలని వాహనమును నడుపునపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు వాహనములలో ఉంచుకోవలసిన ధృవీకరణ పత్రముల గురించి తెలియచేస్తూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తదుపరి మాత్రమే వాహనాలు నడపాలని తెలియచేశారు.



కానుక ప్రతినిధి చిత్తూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈరోజు %IDRF% ఫండ్ నుండి 1 లక్ష రూపాయలు మరియు విడో ఫండ్ నుండి 50 వేల రూపాయల చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేసిన అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఎస్.ఆర్.రాజశేఖర రాజుచిత్తూరు జిల్లా నుండి అటాచ్మెంట్ లో బాగంగా తిరుపతి జిల్లా నందు క్లాస్ %-% 4 ఉద్యోగినిగా విధులు నిర్వహిస్తూ 22-04-2025 వ తేదీన అనారోగ్యం కారణంగా చనిపోయిన శ్యామల కుమారి కుమారుడు పృథ్వి గారికి %IDRF% ఫండ్ నుండి 1 లక్ష రూపాయలు మరియు విడో ఫండ్ నుండి 50 వేల రూపాయల చెక్కులను చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, %IPS% ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఎస్.ఆర్.రాజశేఖర రాజు జిల్లా పోలీస్ కార్యాలయంలోని తన ఆఫీస్ నందు అందజేశార. ఈ కార్యక్రమంలో 'బి' సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, బి సెక్షన్ క్లర్క్ రెడ్డెప్ప పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఆహారం అందజేత



కానుక ఏప్రిల్ 23 కందుకూరు పట్టణ ప్రతినిధి శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ(8341221414)లి కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా కందుకూరు వాస్తవ్యులు ప్రముఖ న్యాయవాది కొత్తూరి హరి కోటేశ్వరరావు, టీచర్ పద్మ దంపతుల కుమారుడు యువ న్యాయవాది కొత్తూరి శివకుమార్ పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో కందుకూరు పట్టణం కోవూరు రోడ్డులో ఉన్న స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో ఉన్న వారికి సాయంత్రం ఆపిల్స్, సాఫ్ట్ డ్రింక్స్ పంపిణీ చేశారు

## ఉగ్ర దాడిని ఖండిస్తూ బిజెపి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



కానుక ఏప్రిల్ 23 కందుకూరు ప్రతినిధి కాశ్మీర్లో ఉ గ్రదాన్ని ఖండిస్తూ భారతీయ హిందూ సంఘాల ఆధ్వర్యంలో కోవూరు రహదారిలో ఉన్న ఆంధ్ర కేసరి టంగుటూరు ప్రకాశం పంతులు విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదులను ఉగ్రవాదాన్ని అంతం చేయాలని నినాదాలు చేస్తూ ప్రజలు ముందుకు కొనసాగారు

## చంద్రబాబు నాయుడుతో కలిసి వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను పరామర్శించిన దామచర్ల



కానుక ఏప్రిల్ 23 ఒంగోలు ప్రతినిధి హత్యకు గురైన టీడీపీ నేత ముప్పవరపు వీరయ్య చౌదరి భౌతిక కాయానికి అమ్మనబ్రోలు గ్రామంలో సీఎం చంద్రబాబు నాయుడు తో కలిసి నివాళులు అర్పించి న ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు అనంతరం వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పరామర్శించారు

## ఒంగోలు మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబు కు తీవ్ర గుండెపోటు



కానుక ఏప్రిల్ 23 కందుకూరు ప్రతినిధిఒంగోలుమాజీ ఎమ్మెల్యే , మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు హాస్పిటల్ లో గుండెపోటుతో చేరారు.పరిస్థితి విషమంగా ఉంది.తన మేనల్లుడు ముప్పవరపు వీరయ్య చౌదరి మరణ వార్తను జీర్ణించుకోలేక గుండెపోటు వచ్చి ఆసుపత్రిలో చేరారు.పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా వ్యాప్తంగా ఈదర హరిబాబు కోలుకోవాలని కోరుకుంటున్నారు.

## 10వ తరగతి పరీక్షా ఫలితాలలో బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యార్థుల విజయ ఢంకా...

కానుక ఏప్రిల్ 23 కందుకూరు అర్బన్ ప్రతినిధి కందుకూరు పట్టణం లోని పామూరు రోడ్ లో గల బిఆర్ ఆక్స్ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్లి విద్యార్థులు బుధవారం విడుదలైన 2025 మార్చిలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించాలని ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1.దామా రక్షణ (594/600) టౌన్ ఫస్ట్ గా నిలిచిందని, అలాగే %ఖ%. షన్విత హాసిని (593) , %ఖ%. వేదశ్రీ (592), %ఖ%. అమూల్య (592), %ణ%. యువ



సంజయ్ (592) వంటి అత్యుత్తమ మార్కులు సాధించారని, అలాగే 590 పైగా మార్కులు 17 మంది, 580 కి పైగా మార్కులు 40 మంది, 550 కి పైగా మార్కులు 97 మంది, 500 కు పైగా మార్కులు 181 మంది విద్యార్థులు సాధించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను %B.R OXFORD% విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బి నరేంద్రబాబు లు ప్రత్యేకంగా అభినందించారు.

## రాజేష్ పేరుతో ఉన్న బల్లలు ధ్వంసం..



కానుక ఏప్రిల్ 23 వలేటివారిపాలెం ప్రతినిధి టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ పేరుతో ఉన్న బల్లలను అయ్యవారి పల్లి గ్రామంలో మంగళవారం రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దీంతో అయ్యవారి పల్లి గ్రామంలో చర్చనీయాంశమైంది. కేవలం కావాలనే ఈ పని చేశారని చర్చించుకుంటున్నారు.

## వీరయ్య చౌదరికి నివాళులర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



కానుక ఏప్రిల్ 23 ఒంగోలు ప్రతినిధి హత్యకు గురైన టీడీపీ నేత ముప్పవరపు వీరయ్య చౌదరి భౌతిక కాయానికి అమ్మనబ్రోలు గ్రామంలో సీఎం చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. అనంతరం వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కూడా భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ హత్య చేసిన వారిని వదిలిపెట్టమని చట్టపకారం శిక్షపడేలా చేస్తామని పేర్కొన్నారు ఈ సందర్భంగా చంద్రబాబుతో హోం మంత్రి అనిత పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి నూకసాని బాలాజీ దామచర్ల సత్య తదితరులు ఉన్నారు

# రైతుల అభిప్రాయాలకు విలువ ఇవ్వరా




కానుక ఏప్రిల్ 23 ఉలవపాడు ప్రతినిధి కరేడులో పోలేరమ్మ రాళ్ల దగ్గర 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సోలార్ పరిశ్రమ కొరకు మరియు భారత్ పెట్రోలియం పరిశ్రమల కొరకు భూ సేకరణ చేస్తున్న చర్యలను ఖండిస్తు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చాప కింద నీరు లాగా గత నెల 25వ న 43 జీవోను విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగినదని మరియు సోమశిల నుండి నీటిని కేటాయిస్తూ జీవో జారీ చేయడం జరిగినదని అది ఎంతవరకు న్యాయమని శ్రీనివాసులు ప్రశ్నించారు మొదటిగా నోటిఫికేషన్ ఇవ్వాలి గ్రామసభ జరపాలి తర్వాత జీవో జారీ చేయాలి తప్ప ఈ విధంగా చేయటం ఏమిటని ప్రశ్నించారు పరిశ్రమలకు 500 ఎకరాలు అయితే ఎక్కువ కానీ వేల ఎకరాలను పరిశ్రమలకు కేటాయించటం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు పరిశ్రమల వారికి వేల ఎకరాలను కట్టబెట్టి వ్యాపారం చేసుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారు మీరు ప్రజల పక్షాన నిలబడతారా లేక పరిశ్రమల వారికి అండగా నిలబడతారా అని ప్రశ్నించారు అలాగే ప్రతిపక్ష పార్టీ ఇన్చార్జి అయిన మధుసూదన్ యాదవ్ మీరు బెంగళూరు కే పరిమితం అవుతారా లేక ప్రజల పక్షాన నిలబడి ప్రతిపక్ష పాత్ర నిర్వహిస్తారా లేదా అని ప్రశ్నించారు మీకు ఓట్లు అయితే కావాలి కానీ ప్రజల బాధలు పట్టవా అని ప్రశ్నించారు అధికార ప్రతిపక్ష పార్టీలు రెండు కూడా పరిశ్రమల వారికే మద్దతు ఇస్తున్నారు తప్ప ప్రజల పక్షాన నిలబడపోవటం దారుణమని శ్రీనివాసులు ఆవేదన వ్యక్తపరిచారు ఇకనైనా అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రజల పక్షాన ప్రజలకు మద్దతు తెలపాలని అన్నారు రైతుల దగ్గర నుండి భూములు తీసుకుంటే గొర్రెలు మేకలు ఆవులు పరిస్థితి ఏమిటని అలాగే భూములు లేని గ్రామం ఏ విధంగా సస్యశ్యామలంగా ఉంటుందని ప్రశ్నించారు నిరక్షరాశులు అత్యధిక జనాభా ఉన్న మా గ్రామంలో ఉద్యోగ అవకాశాలు ఏ విధంగా కనిపిస్తారని ప్రశ్నించారు మీ సొంత ప్రయోజనాల కోసం మా భూములను మా గ్రామాన్ని స్మశానంగా మార్చవద్దని పచ్చని పంట పొలాలతో సస్యశ్యామలంగా ఉండే మా గ్రామం జోలికి రావద్దని రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు సోమవారం మహిళలతో ఉలవపాడు ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించే కార్యక్రమం జరుగుతుందని శ్రీనివాసులు తెలిపారు ఈ కార్యక్రమంలో కుంకాల రామసుబ్బారెడ్డి వాక రాజశేఖర్ రెడ్డి నాలం సుబ్బారావు కొల్లి కోటయ్య చింతం వెంకటరెడ్డి సవరం వెంకటేశ్వర్లు మల్లవరపు శ్రీనివాసులు పిగిలి నారాయణ మాణికల రాంబాబు పిగిలి భాస్కర్ మునగాల జ్వాలారావు తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన జడ్పీహెచ్ఎస్ ఓబులక్కలపల్లి విద్యార్థులు....

### ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించిన ఉపాధ్యాయ,ఉపాధ్యాయునీ లు...



పెద్దారవీడు.... విద్యాశాఖ బుధవారం న ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో పెద్దారవీడు మండల పరిధిలోని ఓబులక్కలపల్లి గ్రామం జడ్.పి. హెచ్.ఎస్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. పాఠశాల మొదటి స్థానం 574 మార్కులతో అశ్రుఫనిసా,రెండవ స్థానం ప్రవీణ్ కుమార్,మూడవ స్థానం లు హవిల సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు,ఉపాధ్యాయ ఉపాధ్యాయునీలు ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. జీవితంలో ఉన్నత స్థాయికి వారు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ చెరుకూరి గోవర్ధన్,పిజి బి వరప్రసాద్,మ్యాస్ వెంకటేశ్వర్లు,ప్రసన్నదేవి, సుగుణ లత,మహాలక్ష్మి లావణ్య,సుజాత, జ్యోతి, అంజిరెడ్డి,శ్యామలమ్మ,రమేష్ బాబు,శ్రీనివాసులు,దేవా నాయక్,శ్రీనివాసులు, సంజీవరావు,కళాధర్ విద్యార్థిని,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కందుకూరు రైతు బజారు అధికారి వ్యవహార శైలి పై ఆరోపణలు

**ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో ఎవరి కూడా అందని అంశం అంటున్న రైతులు**

**ప్రయోజనాల కోసం రైతులను ఇబ్బంది పెడుతున్న వైనం**

**రైతులకు నోటీసులు**

**వేసవిలో ఆర్వోప్లాంట్ మరమ్మత్తులు చేయించే శక్తి లేదా**


**ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు పరిశీలించలేరా**



కానుక ఏప్రిల్ 23 కందుకూరు ప్రతినిధి ( బొమ్మల ధర్మయ్య) గత ప్రభుత్వ సమయంలో స్థానిక రైతు బజార్ అధికారిగా విధులు నిర్వహించే ఆనాటి ప్రజాపతి నిత్యం అత్యంత వేయించుకొని బదిలీపై వెళ్లి మరల ప్రస్తుత ప్రభుత్వ సమయంలో కందుకూరు రైతు బజార్ అధికారిగా విధులు చేపట్టిన అధికారిని పై ఆమె వ్యవహార శైలిపై రైతులు ప్రత్యక్షంగా పరోక్షంగా ఆరోపణలు చేస్తున్నారు నిత్యం ఉదయాన్నే రైతు బజారుకు రావాల్సి ఉన్న ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో ఎవరికి అంకుశెక్కడి చిదంబర రహస్యంగా ఉందని ఆరోపణలు బహిరంగంగానే వస్తున్నాయి తన ప్రయోజనాల కోసం రైతు బజార్లో దుకాణాలు నిర్వహిస్తున్న రైతులు ఆమె వ్యవహార శైలికి బెంబేలెత్తుతున్నారని కొంతమంది రైతులు ఆరోపిస్తున్నారు ప్రయోజనం ఏమైనా ప్రయోజనాలు ఎలా ఉన్నా ఈ మధ్యకాలంలో దుకాణాల్లో ముందుకు వచ్చారని ప్రజలకు ఇబ్బంది అని కేటాయించిన దుకాణాల్లోనే కూరగాయలు పెట్టాలని నోటీసులు జారీ చేయడం చూస్తుంటే ఆమె ఆంతర్యంతో ఏమిటో బోధపడుతుందని రైతులు ఆరోపిస్తున్నారు మరో రైతుల ప్రయోజనాలే ప్రాధాన్యతగా రైతు బజార్లు ఉండాలి దుకాణాల నిర్వహించేవారు తమ కుటుంబాలను ముందుకు నడపాలంటే రైతులు పండించే పంటలే కాకుండా వ్యాపారం నుండి కొన్ని కూరగాయలు కొనుగోలు చేయాల్సి ఉంటుంది అందువలన కొంత వేల దారులు పెరిగే అవకాశం ఉంది అలా పెంచితే ఊరుకునేది లేదని కూరగాయల ధరలు నిర్ణయిస్తూ దుకాణదారుల పాలిట పేరని శాపాన్ని అందిస్తుందని ఆరోపణలు వస్తున్నాయి రైతు బజార్లో గాల్లోనే నిర్ణయించే అధికారి వ్యాపారస్తులు దగ్గర కాకుండా నేరుగా రైతు బజార్ కి రైతులు పండించలేని కూరగాయలను తెప్పిస్తే ఈ బాధ దుకాణదారులకు ఉండేది కాదని అభిప్రాయాలు వస్తున్నాయి మరోవైపు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి రైతు బజారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ మరమ్మత్తుల గురైన వేసవి వేసవి ఎండలు దంచి కొడుతున్న మరమ్మతులు చేయించే సత్తా ఆదికారునికి లేదా అని రైతులు దుకాణదారులు ప్రజలు బహిరంగంగానే పేర్కొంటున్నారు రైతు బజార్ లోని బాత్రూం లో దరిద్రంగా ఉన్న చుట్టూరా అపరిశుభ్ర వాతావరణ ఉన్న పట్టించుకునే దాఖలాలే లేవనే అభిప్రాయాలు ఉన్నాయి ఇతనులో ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులు అసలు రైతు బజార్లో ఏం జరుగుతుందో చర్యలు తీసుకోవాలని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి

## పది ఫలితాల్లో భాష్యం స్కూల్ విద్యార్థు ప్రభంజనం

### - 594 మార్కులతో టాపర్గా నిలిచిన ఎన్. సాహితి






కానుక ప్రతినిధి ఎమ్మిగనూరు:పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో బుధవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో విద్యార్థులు ప్రభంజనాన్ని సృష్టించి తమకు తామే సాటి అని మరోసారి నిరూపించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాచాని కవిత మాట్లాడుతూ స్కూల్లో ఎన్.సాహితి 594 మార్కులు సాధించి టాపర్గా నిలిచిందని, అలాగే తనుశ్రీ 589, నరేంద్ర 586, ఆఫ్రీన్ 585, జాహ్నవి 585, ఉషశ్రీ 585, ప్రీతి 584, కీర్తిరెడ్డి 584, నందీశ్వర 581 మార్కులు సాధించారని తెలిపారు. అలాగే 580 మార్కులకు పైగా 9 మంది, 570 మార్కులకు పైగా 20 మంది, 550 మందికి పైగా 50 మంది మార్కులు సాధించి తమ సత్తా చాటుకున్నారని చెప్పారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. అలాగే గత సంవత్సరం భాష్యం స్కూల్లో చదవిన 10వ తరగతి విద్యార్థులు ప్రస్తుతం వివిధ కాలేజీల్లో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీలలో చదువుతూ అక్కడ కూడ ప్రభంజనాలను సృష్టించటం చాల సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం కాలేజీ అవరణలో బాణ సంచా కాల్చి సంబరాలు జరుపుకొని విద్యార్థులకు స్వీట్లను తినిపించారు.

## కానుక వార్తకు స్పందన పాజర్ల గ్రామాన్ని సందర్శించిన వైద్యశాఖ అధికారులు

### గ్రామంలో వైద్య శిబిరం

కానుక ఏప్రిల్ 23 గుడ్లూరు ప్రతినిధి నిరంతరం ప్రజల సమస్యలపై వాస్తవాలను వెలుగులోకి తీసుకొస్తున్న కానుక దినపత్రిక వార్తకు మరోసారి స్పందన లభించింది మండల పరిధిలోని ప్రజల గ్రామంలో జ్వరాలు బారిన ప్రజలు అని కానుక దినపత్రిక ప్రశ్నించిన కథనానికి వైద్యశాఖ అధికారులు స్పందించారు వైద్యాధికారులు డాక్టర్ అనూష ప్రియాంక బుధవారం గ్రామానికి చేరుకొని వైద్య శిబిరం నిర్వహించారు ఏ సందర్భంగా గ్రామంలో జ్వరాలు సర్వే లార్వా సర్వే నిర్వహించారు వైద్య శిబిరం ద్వారా పరీక్షలు నిర్వహించి ఉ







ష్టంగా మందులు పంపిణీ చేశారు అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ ప్రజలు పరిస్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నివాస ప్రాంతాల్లో మురుగునీటి నిలవల్లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు అదేవిధంగా గ్రామంలో ఉన్న నాయకులతో శానిటేషన్ గురించి చర్చించారు సమస్యను వెలుగులోకి తీసుకొచ్చి తమ పండగ ఉన్న కానుక దినపత్రికకు వెంటనే స్పందించిన వైద్య శాఖ అధికారులకు గ్రామస్తులు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

## గుడ్లూరు మండల కేంద్రములో పహల్గామ్ ఉగ్రవాద దాడులకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

కానుక ఏప్రిల్ 23 గుడ్లూరు ప్రతినిధి గుడ్లూరు మండల కేంద్రంలో లో పహల్గామ్ వద్ద విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 28 మంది భారతీయులను పొట్టన పెట్టుకున్న సంఘటనకు నిరసనగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్ యస్ యస్ సేవకుడు చలువాది శ్రీనివాసులు (ఎయిర్టెల్ చిన్న )మాట్లాడుతూ మండుటెండల్లో సేద తీరేందుకు కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో విహార యాత్ర కు వెళ్ళిన భారతీయులను పేరు అడిగి మరీ హిందువులను ఉగ్రవాదులు కాల్పులు జరిపి 28 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఇది హేయమైన చర్య ఇలాంటి సంఘటనలను భారతీయులు ముక్తకంఠంతో ఖండించాలని హిందూ సంఘాల తరపున కోరారు. ముందుగా మండల







కేంద్రము లోని గాంధీ బొమ్మ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్లో పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు ఉగ్రవాద దాడులతో మృతులకు ఆత్మ శాంతి చేకూరాలని శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు భారత మాతా కీ జై నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఇన్నమూరి ప్రమీలా సుధాకర్ యువజన సంఘ నేత జలగం అశోక్ ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు అమరా మాల్యాద్రి జనసేన నాయకులు మూలగిరి శ్రీనివాస్ అన్నంగి చలపతి సింగమనేని శ్రీను, మల్లికార్జున యాదవ్, గొల్ల. రాంబాబు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల విజయకేతనం

కానుక ఏప్రిల్ 23 కందుకూరు పట్టణ ప్రతినిధి కందుకూరు, పట్టణంలోని ఉన్న బాలికల ఉన్నత పాఠశాలప్రకటించిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో చదువుచున్న విద్యార్థిని షేక్ సాజియా600 మార్కులకు గాను 571 మార్కులతో సాధించింది. 570 మార్కులు జి లక్ష్మి ప్రసన్న, షేక్ సుభాని సాధించగా,500 మార్కులకు పైగా విద్యార్థినిలు 26 మంది సాధించారు. 70 శాతం రాగా 30 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాప్ ఇద్దరూ ఉన్నారని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె. ద్వారకా రాణి తెలిపారు. విద్యార్డినిలను ఆమెతో పాటు పలువురు అభినందించారు.

## మండల స్థాయి లో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు

కానుక ఏప్రిల్23 కొండేపి ప్రతినిధి సింగరాయకొండ మండలం మూలగుంటపాడు లోని శ్రీ విద్యానికేతన్ విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటి మండల స్థాయిలో మొదటి స్థానం తూపిరి వైష్ణవి 595 మార్కులు, ద్వితీయ స్థానం పి. రేవంత్ రెడ్డి 594 ల తో విజయ దుందుభి మోగించారు. మండల స్థాయిలో



మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ సైకం వెంకటేశ్వరరావు గారు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ సైకం శ్రీవిద్య, ఉపాధ్యాయ,ఉపాధ్యాయని లు అభినందించారు. కరస్పాండెంట్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యను, నైతిక విలువలతో కూడిన విద్యను అందించడమే విద్యానికేతన్ స్కూల్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ఎంఈఓ కత్తి శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మిలిటరీ చాయ్ టీ షాప్‌ను ప్రారంభించిన సీఐ వెంకటేశ్వరరావు

కానుక ఏప్రిల్ 23 కందుకూరు , కందుకూరు పట్టణంలో కాళిదాసు వారి వీధి నందు బుధవారం మిలిటరీ చాయ్ టీ షాపును కందుకూరు సిఐ వెంకటేశ్వరరావు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మిలటరీ చాయ్ షాపులు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. చాలా చక్కగా రుచికరంగా ఉందని ఇలానే కస్టమర్లకు మంచి రుచితో కూడిన టీనందించాలని తద్వారా వ్యాపార అభివృద్ధి చక్కగా జరుగుతుందని అన్నారు. టీ షాప్ యజమాని నీలిశెట్టి మణికంఠ కు సిఐ వెంకటేశ్వ ర్రావు ఆల్ ద బెస్ట్ తెలిపారు. టీ షాప్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించాలి. అనంతరం టీ షాప్ యజమాని మణికంఠ ఆర్యవైశ్య



యువకులు సీఐ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హరిణి ప్రజా వైద్యశాల డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు,ఆర్యవైశ్యనాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, కోటా కిషోర్,కొత్తూరి సుధాకర్,గుర్రం చిన్న అల్లూరయ్య, రవ్వా శ్రీనివాసులు,చీదేళ్ళ వేణుగోపాలరావు, చీదెండ్ల కృష్ణ,కంకణాల వెంకటేశ్వర్లు, ఇస్కాల మధు, సిరి శివ, ఆర్ఎస్ రాము, ఇన్నమూరి నరసింహ,జయ కృష్ణ, మణికంఠ మిత్రబృందం పాల్గొన్నారు.

## వీరయ్య మృతదేహాన్ని చూసి బోరున విలపించిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



కానుక ఏప్రిల్ 23 కందుకూరు ప్రతినిధి, ఒంగోలులో హత్యకు గురైన నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ముప్పువరపు వీరయ్య చౌదరి మృతదేహాన్ని చూసి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ బోరున విలపించారు. వీరయ్య చౌదరితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని బాదాప్త హృదయాలయ్యారు. ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ నందు వీరయ్య మృతదేహానికి డాక్టర్ శ్రీకాంత్ నివాళులర్పించారు. వీరయ్య మృతి తెలుగుదేశం పార్టీ కి తీరని లోటని అన్నారు.తన ఆప్త మిత్రుణ్ణి కోల్పోవడం ఎంతో బాధ కల్గించింది అన్నాడు. వీరయ్యను హత్య చేసిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షిమస్తుందని అన్నారు.

## మోడల్ స్కూల్ లో ఘనంగా ప్రపంచ ఆంగ్లభాషా దినోత్సవం

పాతపట్నం. కానుక ప్రతినిధి శ్రీకాకుళం జిల్లా 23/04/25స్థానిక ఆదర్శ పాఠశాల పాతపట్నంలో ఈరోజు అనగా ఏప్రిల్ 23 ప్రముఖ ఆంగ్ల కవి, రచయిత అయిన షేక్స్పియర్ జన్మదినం సందర్భంగా ప్రపంచ ఆంగ్ల బాషా దినోత్సవం ను ప్రిన్సిపల్ రత్నకుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆంగ్ల ఉపాధ్యాయులు వెంకటరాజు , శ్రీనివాసరావు, లలిత కుమారి లతో పాటు ప్రిన్సిపల్ రత్నకుమారి కూడా ఘనంగా దుశ్శాలువ ల తో సత్కరించారు ఆంగ్ల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రపంచంలో ఆంగ్లభాష ఇప్పుడు కీలక పాత్ర పోషిస్తుందని అంతర్జాతీయ భాషగా గుర్తింపు పొందిందని మనం ఆంగ్ల భాషలో ప్రావీణ్యం సంపాదిస్తే ప్రపంచంలో ఏ ప్రాంతంలోనైనా జీవించగలమని ఆంగ్ల భాష నైపుణ్యాలతో సులువుగా వివిధ రంగాలలో కొలువులు సాధించవచ్చు అని తెలియజేశారు కావున విద్యార్థులందరూ మాతృభాషతోపాటు ఇంగ్లీష్ ని కూడా పూర్తిస్థాయిలో నేర్చుకోవాలని అభిలషించారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ బెటర్మెంట్ రాసే విద్యార్థులకు ఈ నెల 25 వరకు ఫీజు గడవు పొడగింపు



కానుక ఏప్రిల్ 23 కందుకూరు అర్బన్ ప్రతినిధి ఇంటర్ బెటర్మెంట్ రాసే విద్యార్థులకు ఇంటర్మీడియట్ బోర్డు ఫీజు చెల్లింపుకు ఈనెల 25 వరకు గడవు తొలగించినట్లు టీ ఆర్ఆర్ ప్రభుత్వా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగూర్ వలి తెలిపారు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు తమ కళాశాలకు చేరెందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మంచి బోధన వసతి ల్యాబ్ సౌకర్యం తమ కళాశాలలో ఉన్నాయని విద్యార్థులు భవిష్యత్తు తీర్చిదిద్దటమే తమ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు

## శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఇంటూరి సౌజన్య



కానుక ఏప్రిల్ 23 కందుకూరు పట్టణ ప్రతినిధికందుకూరు పట్టణం కాకుమానివారిపాలెం కు చెందిన ధూదిపల్లి మధుబాబు ఆహ్వానం మేరకు కుమారుడు షనవ్ సింహ రామ్ పుట్టినరోజు వేడుక అలా వారి కళ్యాణ మండపంలో జరగగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు భార్య సౌజన్య పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది.

## 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ



కానుక ఏప్రిల్ 23 గుడ్లూరు ప్రతినిధి గుడ్లూరు గ్రామంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదువుతున్నటువంటి పదవ తరగతి విద్యార్థులు సాధించిన ఫలితాలు పై విధంగా నమోదు చేయబడ్డాయి. అత్యధిక మార్కులు సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో పల్లెటూరైన కొండముసి పాలెం విద్యార్థుల విజయ దుందుభి

**594 మార్కులతో కార్పొరేటు విద్యాసంస్థలకు సవాలు విసిరిన దామ రక్షణ**

**100% ఉత్తీర్ణత**

ఏప్రిల్ 23 కందుకూరు రూరల్ ప్రతినిధి బుధవారం విడుదలైన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో పల్లెటూరైన కొండ ముడుసు పాలెం గ్రామానికి చెందిన విద్యార్థులు విజయ దుందుభి మోగించారు కార్పొరేట్ విద్యాసంస్థలకు బీటుగా సామాన్య రైతు కుటుంబానికి చెందిన దామా రక్షణ 600 మార్కులకు గాను 594 మార్కులను సాధించే సదువుల సరస్వతిగా అందరి అభినందనలు అందుకుంటుంది



గ్రామానికి చెందిన పాటూరి శ్రీలవ్య 778 మార్కులు పొడపాటి సాయి 568 మార్కులు పొడపాటి లోకేష్ 556 మార్కులు సాధించారు 100% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి గ్రామానికి కీర్తి తెచ్చారు

## కేజీబీవీ స్కూల్ అదనపు గదులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ .

పాతపట్నం. కానుక ప్రతినిధి శ్రీకాకుళం జిల్లా 23/04/25సమగ్ర శిక్ష అభియాన్ నిధులు 212.02 లక్షల వ్యయంతో అదనపు గధులకు శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు.పాతపట్నం నియోజకవర్గం ఎల్ ఎన్ పేట మండలంలో గల ఎల్.యన్.పేట గ్రామంలో కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయం అదనపు గధులకు గాను సమగ్ర శిక్ష అభియాన్ నిధుల సహకారంతో శంకుస్థాపన చేసిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు .అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు,అధికారులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి నిరసనగా బీహార్ సీనియర్ ఐపీఎస్ అధికారి నూరుల్ హుదా రాజీనామా

కానుక ప్రతినిధి బీహార్(ఏప్రిల్-23):-వివాదాస్పద వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి నిరసనగా సీనియర్ ఐపీఎస్ అధికారి నూరుల్ హుదా ఇండియన్ పోలీస్ సర్వీస్‌కు ఐపీఎస్ కు రాజీనామా చేశారు. గతంలో రైల్వే ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజి)గా పనిచేసిన హుదా ఇప్పుడు బీహార్‌లోని ముస్లిం సమాజానికి నాయకత్వం వహించే లక్ష్యంతో రాజకీయ రంగంలోకి ప్రవేశించడానికి సిద్ధంగా ఉన్నారు.బీహార్‌లోని సీతామర్హికి చెందిన హుదా, 1995 బ్యాచ్ అధికారి, డైనమిక్ పోలీసుగా ప్రసిద్ధి చెందారు.ధన్‌బాద్, అసన్‌సోల్ మరియు ఢిల్లీ వంటి సున్నితమైన



ప్రాంతాలలో 28 సంవత్సరాల సేవతో, అతను రైల్వే భద్రత, నక్సల్ నియంత్రణ మరియు నేరాల నివారణలో చేసిన కృషికి ఎన్నో అవార్డులు పొందారు అతను రెండుసార్లు విశిష్ట సేవా పతకాన్నీ పొందారు. రాష్ట్రంలోను వక్ఫ్ (సవరణ) వివాదాస్పదంగా ఉద్భవించడ ంతో, 2025 అక్టోబర్-నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీహార్‌లో రాజకీయ ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న సమయంలో హుదా రాజీనామా చేయడం జరిగింది..

## పాతపట్నం నియోజవర్గంలో టెన్త్ రిజల్ట్ లో నెంబర్ వన్ విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్



పాతపట్నం. కానుక ప్రతినిధి శ్రీకాకుళం జిల్లా 23/04/25టెన్త్ క్లాస్ ఫలితాల్లో పాతపట్నం నియోజకవర్గంలోనే మొదటి స్థానం పాతపట్నం విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ దక్కించుకుంది. కొమరాపు మేఘనమోహన్ అనే విద్యార్థిని 600 మార్కులకు 595 మార్కులు సాధించి సత్తా చాటింది.

## టిడిపి నూతన కార్యాలయంను ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెంనాయుడు..



పాతపట్నం. కానుక ప్రతినిధి శ్రీకాకుళం జిల్లా 23/04/25టెక్కలి నియోజకవర్గం నిమ్మడ స్వగ్రామంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని ఈరోజు ఘనంగా ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెంనాయుడు ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు.

## నక్క వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్..



పాతపట్నం. కానుక ప్రతినిధి 23/04/25పాతపట్నం మండలం సీది గ్రామానికి చెందిన నక్క తిరుపతిరావు - రాణి దంపతుల కుమార్తె నూతన్ - హరిచంద్ర అనిల్ కుమార్ వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పాతపట్నం నియోజక వర్గం గౌరవ శాసనసభ్యులు మామిడి గోవిందరావు.

## సంకిరేణి పల్లె గ్రామ బాధితుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య

కానుక ప్రతినిధి పగిడ్యాల(ఏప్రిల్-23):- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్)నుంచి నందికొట్కూరు నియోజకవర్గం లోని, పగిడ్యాల మండలం,సంకిరేణిపల్లి గ్రామంకు చెందిన ఈడిగ.రామకృష్ణుడు కి 1,10,343/-రూపాయలకు సంబంధించిన చెక్కును నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త. జయసూర్య అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కన్వీనర్ పలచాని.మహేశ్వర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శ్రీనివాసులు,పెద్ద ఎల్లయ్య, రాముడు, మల్లయ్య, ముత్తు, షాతన్ బాబు, పాండు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ.మద్దిలేటి, సోషల్ మీడియా ప్రతినిధి ప్రవీణ్,ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పది ఫలితాల్లో డాక్టర్ హిమశేఖర్ స్కూల్ విద్యార్థులు విజయభేరి

కానుక ప్రతినిధి అనకాపల్లి .ఏప్రియల్23ఈ రోజు విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో అనకాపల్లి గవరపాలెం శంకర్ కాలనీలో గల డాక్టర్ హిమశేఖర్ స్కూల్ విద్యార్థులు వందకి కి 100 శాతం ఉత్తీర్ణతతో 600 మార్కులకు గాను బి.రోహిత్ 578,వి.జయశ్రీ 577,ఎం.తన్మె శ్రీ 575,ఏ.పోశిక్ 575,ఎస్.ధనశ్రీ 574,ఏ. కుశ్వంత్ సాగర్ 574,ఏ సుజిత్ 566,బి.సుదర్శన్ 565 మార్కులు సాధించగా క్లాసులో



50శాతం పైగా విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని కరస్పాండెంట్ కె.జనార్దన్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు.మంచి మార్కులు సాధించిన విద్యార్థుల ను ప్రిన్సిపాల్ పి.సురేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జగన్,గోపీ కృష్ణ,ప్రసాద్, సూర్య గుణ,సుభాషిణి,శ్రీదేవి, సుస్మిత,గిరిజా కృష్ణ,నాగలక్ష్మి పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పగిడ్యాల గ్రామ బాధ్యతురాలకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య



కానుక ప్రతినిధి పగిడ్యాల(ఏప్రిల్- 23):- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)నుంచి నందికొట్కూరు నియోజకవర్గం లోని, పగిడ్యాల మండలం/ గ్రామం కు చెందిన మొల్ల.నాజీమున్ బి కి 3,00,000/-రూపాయలకు సంబంధించిన చెక్కును నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ పలచాని.మహేశ్వర్ రెడ్డి, దామోదర్ రెడ్డి,బూసి గౌడ్ పాండు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ.మద్దిలేటి,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఇస్వి పోలీస్ స్టేషన్ ఎస్ఐ హెచ్ డాక్టర్ నాయక్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది



కానుక ప్రతినిధి కార్యక్రమంలో మండల రూరల్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మరియు కపటి గ్రామ ఎక్స్ సర్పంచ్ బి రాజు మరియు బిజెపి సీనియర్ నాయకులు పి రాజేష్ వాల్మీకి మరియు బెలగల్ నరసింహులు మరియు కిషోర్ స్వామి మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## కల్లుబావి సమస్యలపై సిపిఎం పార్టీ సచివాలయం ముందు నిరసన దీక్ష

కానుక ప్రతినిధి ఆదోని పట్టణం కల్లుబావిలో ఉన్న శ్మశాన వాటికకు ప్రహరీ గోడ ,రోడ్డు, నీటి సౌకర్యం, కల్పించి రేకుల షెడ్డు ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన దీక్ష ఉద్దేశించి సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, ముక్కన్న వీరు మాట్లాడుతూ ఆదోని పట్టణ మున్సిపాలిటీ పరిధి కలుబావిలో ఉన్న శ్మశానం సుమారు పదివేల కుటుంబాలకు (కల్లుబావి,శంకర్ నగర్ ,భాస్కర్ రెడ్డి నగర్, వైఎస్ఆర్ నగర్, భీమ్ రెడ్డి నగర్) సంబంధించినది. ఈ స్మశాన వాటికకు ప్రహరీ గోడ లేకపోవడంతో రాత్రి వేళలో కుక్కలు, పందులు అక్కడే శవాలను బయటకు వెలకితీసి వాటి అవయవాలను ఇళ్ల మధ్యలోకి తీసుకురావడం జరుగుతుంది. దీంతో అక్కడి ప్రజలు తీవ్రభయ ఆందోళనలకు గురి అవుతున్నారని వారు తెలిపారు. కావున



స్మశాన వాటికకు ప్రహరీ గోడ, నీటి సౌకర్యం, రోడ్డు, రేకుల షెడ్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా శంకర్ నగర్, ప్రకాష్ నగర్, కాలనీలలో స్త్రీలకు పబ్లిక్ మరుగుదొడ్లు నిర్మించాలని, అలాగే శంకర్ నగర్ లో ఉన్న ఎస్సీ కాంప్లెక్స్ మరమత్తు పనులు చేపట్టి మహిళలకు ఉపాధి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, మాలగేరి ప్రధాన రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగనీటి సమస్యను పరిష్కారానికి డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని, స్మశాన వాటిక దగ్గర డెత్ ఎంట్రీ చేసే వ్యక్తిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ,స్థానిక నాయకులు నాగరాజు, వీరేష్, ఖాన్, మల్లయ్య, రాజు, అంజిని, రాముడు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీ సంస్కృతి పాఠశాల విజయకేతనం

కానుక ఏప్రిల్ 23 కందుకూరు పట్టణ ప్రతినిధిఆకాశంలో నక్షత్రాలు ఎన్ని ఉన్నా అగ్ర గామి చంద్రుడు ?? కందుకూరు పట్టణంలో ఎన్ని విద్యాసంస్థలు ఉన్నా అగ్రగామి శ్రీ సంస్కృతే. ఈ రోజు 23/4/25 బుధవారం ప్రకటించిన 10 వ తరగతి పరీక్షా ఫలితాల్లో కందుకూరు శ్రీ సంస్కృతి స్కూల్ విద్యార్థులు అనతికాలంలో మా దగ్గర ఉన్న తక్కువ మంది విద్యార్థుల తోనే మార్కుల ప్రభంజనం సృష్టించారు. మా దగ్గర వందల మంది విద్యార్థులు లేకపోవచ్చు కానీ ఉన్న అతి తక్కువ మంది విద్యార్థులతోనే అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాము. మా



విద్యార్థులు కోడూరి జశ్వంత్ రెడ్డి 593/600కొరివి సత్య భవ్య శ్రీ 590/600 550పైన సాధించిన మా విద్యార్థులు 20మంది 500పైన సాధించిన మా విద్యార్థులు 41 మంది గమనిక -పరీక్ష రాసిన 68 మందిలో ప్రతి నలుగురిలో ముగ్గురికి 500 పైన సాధించిన ఏకైక విద్యాసంస్థ శ్రీ సంస్కృతి మాత్రమే అని సగర్వంగా తెలియజేయ డమైనది ఇంతటి ఘన విజయానికి తోడ్పడిన తల్లిదండ్రులకు విద్యార్థులకు మరియు అధ్యాపక బృందానికి ఛైర్మన్ కొంకా చంద్రశేఖర్ అభినందనలు తెలియజేశారు.

## చిన్నారుల్లో పోషకాహారా లోపాన్ని అధిగమించేందుకు పోషణ్ పక్వాడా

ఏపి బ్యూరో చీఫ్ కానుక: చిన్నారులలో పోషహాకార లోపాన్ని అధిగమించేందుకు పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అంగన్వాడి సూపర్వైజర్ వైజే.గాయత్రి అన్నారు. బుధవారం అనంతగిరి మండలంలోని పెదబిడ బాలుర ఆశ్రమ పాఠశాల వద్ద పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల ప్రయోజనాలు వినియోగంపై కల్పించారు. ప్రతిరోజు తీసుకునే ఆహారం స్థానంలో పోషకాలు మెండుగా ఉండే చిరుధాన్యాలు





తీసుకోవడం వలన విటమిన్లు ప్రోటీన్లు ఖనిజా లవణాలు లభిస్తాయన్నారు. దీంతో రక్తవృద్ధి ఎదుగుదల రోగనిరోధక శక్తి కరగడంతోపాటు జీవక్రియ మెరుగు పర్చడంతో శరీరం సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత కృష్ణమూర్తి టిడిపి నేత దేముడు హెచ్ఎం మహిళ సంరక్షణ కార్యదర్శి అంగన్వాడి ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థుల విజయభేరి

కానుక ఏప్రిల్ 23 ఉలవపాడు ప్రతినిధిబుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో ఉలవపాడు మండలంలో మొత్తం 586 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనారు వీరిలో 520



మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు 66 మంది విద్యార్థులు ఫెయిల్ అయినారు. మండలంలో ప్రైవేట్ స్కూల్స్ లో సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థి 592 మార్కులతో సి ఎస్ వి రామిరెడ్డి మొదటి స్థానంలో శ్రీ సాయి హై స్కూల్ నందు 584 మార్కులతో ఎస్డి సుహానా సాధించినారు ప్రభుత్వ పాఠశాలలలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల రామాయపట్నం స్కూల్ విద్యార్థిని 583 మార్కులతో ఈ మౌనిక మొదటి స్థానంలో ఉన్నారు

## 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర మూడవ ర్యాంకు సాధించిన కొండేపి విద్యార్థిని

కానుక ఏప్రిల్ 23 కొండేపి ప్రతినిధి10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉప్పలపాడు పాపారావు స్కూలుకు చెందిన వెంకట మోషిత కృష్ణ శ్రీ 596 మార్కులతో స్టేట్ మూడవ ర్యాంకు కైవసం చేసుకున్న కొండపి గ్రామానికి చెందిన విద్యార్థినికి ప్రజల నుండి అభినందనలు వస్తున్నాయి

# యుఎల్సి భూముల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకోండి...అర్బన్ తహసీల్దార్ రమేష్.



కానుక విశాఖపట్నం, ఏప్రిల్ 23.నగరంలో అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిధిలో ఉన్న భూములను ప్రభుత్వ నిభంధనల ప్రకారం క్రమభద్ధీకరణ చేయడం కోసం లబ్దిదారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని విశాఖపట్నం అర్బన్ తహసీల్దార్ ఎం.రమేష్ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరంలో పలు ప్రాంతాల్లో భూములు అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిధిలో ఉన్నాయని, వాటిని ఆయా లబ్దిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉచితంగానే క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం జనవరి 22వ తేదీన 27వ నంబర్ జిఒ ను విడుదల చేసిందన్నారు. దీని ప్రకారం అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిధిలో 150 చదరపు గజాల కంటే తక్కువ ఉన్న భూములను ఆయా లబ్ధి దారులకు ఉచితంగానే క్రమబద్ధీకరణ చేస్తా మన్నారు. 150 చదరపు గజాల కంటే ఎక్కువ ఉంటే దానికి ప్రభుత్వ ధరను వసూలు చేస్తా మన్నారు. అలానే జిఒ నెంబర్ 30 ప్రకారం ఎటువంటి అభ్యంతరాలు లేని ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న లబ్దిదారులకు కూడా 150 చదరపు గజాల స్థలం వరకు ఉచితంగానే క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. అయితే వీటి కోసం ఆయా లబ్దిదారులు తమ రిజిస్టర్డ్ డాక్యుమెంట్, దాని లింక్ డాక్యుమెంట్, మున్సిపల్ పన్ను రశీదు, అధార్ కార్డు, లేటెస్ట్ ఈసి, గూగుల్ సర్వే రిపోర్టు, మరియు దీనికి సంబంధిచిన మూడు దరఖాస్తులు తమ ప్రాంత విఆర్ఓ లకు ఈ సంవత్సరం డిసెంబర్ 31వ తేదీ లోపున అందచేయాలన్నారు. అలానే 296 జిఒ ప్రకారం 2015-16 సంవత్సరంలో నగర పరిధిలో సుమారు 3500 మంది లబ్దిదారులకు ఇచ్చిన ఇళ్ల పట్టాలను కూడా త్వరలోనే రిజిస్ట్రేషన్లు చేస్తా మన్నారు.

# డుంబ్రిగుడ కేజీబీవీలో అటకెక్కిన విద్య..

**పదవ తరగతి ఉత్తీర్ణత శాతం సున్నా..**

**ఆందోళన చెందుతున్న విద్యార్థినిల తల్లితండ్రులు..**




డుంబ్రిగూడ ఏప్రిల్ 23(కానుక న్యూస్): విద్యాభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తుంటే కేజీబీవీ పాఠశాలలో విద్యాభివృద్ధి అటకెక్కిందని మండల వాసులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థుల్లో ఏ ఒక్కరు కూడా ఉత్తీర్ణత కాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మా పిల్లల కోసం కన్న కలలు చెదిరిపోయాయని మా ఆశలన్నీ ఆవిరైపోయాయని ఆయా విద్యార్థుల తల్లితండ్రులు వాపోతున్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఎదగాలన్న మొదటి మెట్టుతోనే ప్రారంభం మొదలవుతుందని, మొదటి ప్రయత్నంలోనే విద్యార్థుల విద్య అట్టడుగున ఉండిపోయిందని ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మరోపక్క విద్యార్థిల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తుంటే ఇక్కడ విద్యార్థులు మాత్రం విద్యాభివృద్ధిలో పూర్తిగా వెనకబడి ఉన్నారని విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు పలువురు అంటున్నారు. కేజీబీవీ పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న 40 మంది విద్యార్థినిల్లో ఒక్క విద్యార్థిని కూడా ఉత్తీర్ణత కాకపోవడం గమనహారమని ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఒక్క విద్యార్థిని కూడా ఉత్తీర్ణత కాకపోవడంతో కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులపై ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. మెరుగైన విద్య అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టిన సుఖం లేదని పలువురు తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. కేజీబీ పాఠశాల ఉపాధ్యాయులు సరిగ్గా విద్యార్థులకు విద్య బోధన చేయకపోవడం వల్లే ఏ ఒక్కరు కూడా ఉత్తీర్ణత కాలేదని కేజీబీ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు ప్రజా సంఘ నాయకులు వాపోయారు, ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకొని విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు పలు ప్రజా సంఘ నాయకులు కోరారు.

# స్టేట్ ర్యాంక్ సాధించిన గౌతమ్ హై స్కూల్ విద్యార్థిని తనుశ్రీ

**595 మార్కులు సాధించి తాలూకా మరియు టౌన్ టాప్ నిలిచిన గౌతమ్ హైస్కూల్ విద్యార్థులు**



కానుక ప్రతినిధి ఆత్మకూరు(ఏప్రిల్-23):- నంద్యాల జిల్లా, ఆత్మకూరు పట్టణంలోని గౌతమ్ హై స్కూల్ విద్యార్థిని ఈరోజు ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో 595/600 మార్కులు సాధించి తాలూకా మొదటి స్థానంలో నిలవడమే గాక రాష్ట్రంలో ఐదవ స్థానంలో నిలిచిన ఘనత దక్కిందని పాఠశాలకరెస్పాండెంట్ గోపిశెట్టి వసుందర, డైరెక్టర్ గోపిశెట్టి సాయి ప్రణీత్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారూ మాట్లాడుతూ ఈరోజు వెలువడిన 10 వ తరగతి ఫలితాలలో తనుశ్రీ అనే విద్యార్థిని 595 /600 మార్కులు సాధించి తాలూకా లోనే కాక జిల్లా,రాష్ట్రస్థాయిలో నిలిచిందన్నారు. అలాగే 579 అలిన ఆకాంక్ష, సి కీర్తి, ఎస్ స జఫ్నా 573 మార్కులుసాధించారు. 550 మార్కులకుపైగా 18 మంది విద్యార్థులు సాధించగా 500 మార్కులకు పైగా 47 మంది విద్యార్థులు సాధించారు. అంతేగాక ఈ కృషికి సహకరించిన పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాసులు, అధ్యాపక బృందాన్ని ప్రశంసించారు. అలాగే ఆ విద్యార్థిని దృశ్యాలతో సన్మానించి అభినందించారు. పట్టణంలో బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్లో ఉగ్రవాద దాడిని ఖండించిన జమాతే ఇస్లామి హింద్ సంస్థ ప్రతినిధులు



కానుక ప్రతినిధి ఎమ్మిగనూరు (ఏప్రిల్-23):- కర్నూలు జిల్లా,ఎమ్మిగనూరు పట్టణంలోని, జవాతే ఇస్లామీ హిందూ సంస్థ కార్యాలయంలో జరిగినటువంటి విలేకరుల సమావేశంలో కాశ్మీర్లో జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ టౌన్ ప్రెసిడెంట్ చాంద్ అన్న తన ఆవేదనను వెలిబుచ్చారు. అమాయకులైన పర్యాటకులైన ప్రజలను కాల్చి చంపడం చాలా బాధాకరము అమానవీయమని తన ఆవేదనను వెలిబుచ్చారు. దీనికి కేంద్ర ప్రభుత్వమే వైఫల్యం అని అలాగే దాడికి గురైనటువంటి బాధితులకు సరైన న్యాయం చేకూర్చాలని ఉగ్రదాడికి పాల్పడిన టెర్రరిస్టులను కఠినంగా శిక్షించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఖురాన్ లోని ఒక సూక్తి ఒక మనిషి నీ చంపినవాడు సమస్త మానవాళిని చంపిన పాపంతో సమానము అని తెలియజేశారు. అయితే కొన్ని మీడియా ఛానల్లో ప్రజల మధ్య ద్వేషం కలిగేలా వార్తలు రావడం పట్ల ఆవేదన తెలిపారు. ఎందుకంటే కాశ్మీర్ దాడులలో చనిపోయిన వారిలో ముస్లింలు ఉన్నారు హిందువులు ఉన్నారు. కానీ పేర్లు అడిగి మతం అడిగి కేవలం ఒక వర్గానికి చెందిన ప్రజలనే చంపారు అని ద్వేషం కలిగించే వార్తలు ప్రచారం చేయడం పట్ల మీడియా సంయమనం పాటించాలని కోరారు. ఇక సామాన్య పౌరులైనటువంటి భారతీయులు కూడా ఈ విషయంపైన ఫేక్ వార్తలు నమ్మకుండా ప్రచారం చేయకుండా సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లాల్కోట్ ఖదీర్,లాల్ భాష, అహ్మద్,అమిర్ భాష,మహేష్, నూర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాలలో ఆర్కిడ్స్ అద్భుత ఫలితాలు....

కానుక ఏప్రిల్ 23 ఒంగోలు ప్రతినిధిపదో తరగతి ఫలితాలలో ఆర్కిడ్స్ హై స్కూల్ విద్యార్థి టి. సాయి గణేష్ ( హాల్ టికెట్ నెంబర్ 2517103050 ) 595 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గేరా అజయ్ కుమార్ మాట్లాడుతూ ఇంతటి అద్భుత ఫలితాలు సాధించడానికి కారణమైన ఉపాధ్యాయులకు సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ 595 మార్కులు సాధించిన సాయి గణేష్ ను అభినందించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీదేవి రెడ్డి, షేక్ మస్తాన్ వలి, ఎన్. కోటి స్వామి, సిహెచ్. లక్ష్మణ్, రవి , అరుణ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట ప్రకారం పక్షాన వైపు అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే కావ్య






కానుక ఏప్రిల్ 23 కావలి డివిజన్ ఇంచార్జ్ చెప్పిన మాట ...చెప్పినట్టుగా...అన్నపుగుంట ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ..ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం లాంఛనంగా పనులు ప్రారంభించిన మున్సిపల్ కమీషనర్ శ్రావణ్ కుమార్ తదితరులు..మురుగును తొలగించి ....నీటిని మళ్లించి... అన్నపుగుంట కాలకూట కాలుష్యానికి చెల్లు చీటి చెప్పనున్న మున్సిపల్ యంత్రాంగంఅన్నపుగుంట మురుగు సమస్య శాశ్వత పరిష్కారానికి అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కి కృతజ్ఞతలు చెబుతున్న పట్టణ మరియు వైకుంఠపురం ప్రజలు..

## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన


కానుక ఏప్రిల్ 23 ఒంగోలు ప్రతినిధి జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయుట జరిగింది. ఈ పుస్తక ప్రదర్శనను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి కాసు ఆదిలక్ష్మి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పుస్తక పఠనం ప్రచురణ కాపీ రైట్స్ ప్రోత్సహించేందుకు షేక్స్పియర్ వంటి సాహితీ దిగ్గజాలను స్మరించుకోవడానికి ఏప్రిల్ 23న ప్రపంచ పుస్తక దినోత్సవం గా యునెస్కో 1995లో ప్రతిపాదించిందని నాటినుండి ఆనవాయితీగా



జరుపుకుంటున్నామని, మొదటి ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని 1995 ఏప్రిల్ 23న జరుపుకున్నారని, ఆయుధంతో శత్రువును గెలవచ్చు, ఆలోచనతో మనసును గెలవచ్చు, అనుభవంతో ఆశయాన్ని గెలవచ్చు, కానీ పుస్తకంతో ప్రపంచాన్నే గెలవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది జి . శాంసన్, శ్రీమతి టి. కృష్ణ వేణి,పి. ఇమ్మానుయేలు, యం.శివ కుమారి వై.మృదుల్ కుమార్ మరియు గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాలలో పాకల విద్యార్థుల ప్రతిభ

కానుక ఏప్రిల్ 23 కొండేపి ప్రతినిధి పదవ తరగతి ఫలితాలలో పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీ డి.వి.ఎస్ ప్రసాద్ గారు తెలిపారు. నాయుడు నాగ ధనుష్ 583, గొల్లపోతు లక్ష్మి 541, వాయిల శ్రావణి 537 మార్కులు సాధించి వరుసగా పాఠశాల ప్రథమ ,ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించినట్లు తెలిపారు. పాఠశాల ఉత్తీర్ణత శాతం 75% కాగా, 500 మార్కులు పైగా పదిమంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. రెబ్బవరపు కోరేష్ తిరుపాలు 533, చిమటా




బిందు భార్గవి 533, కోడూరి దివ్య 526,గొల్లపోతు తిరుపతి 520, వాయిల అజయ్ 516, అయినపూడి దీక్షిత 508,గుడిపాటి మహేశ్వరి 507,మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు గ్రామస్తులు, అభినందించారు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలలలో తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు. నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ పాఠశాలల లక్ష్యమని వారు గుర్తు చేశారు.

# మహిళలను వేధిస్తున్న పత్తికొండ తెలుగుదేశం పార్టీ నాయకుడు సాంబశివారెడ్డిపై చర్యలు చేపట్టాలి:- నంది.విజయలక్ష్మి(మహిళ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు)




కానుక ప్రతినిధి పత్తికొండ (ఏప్రిల్-23):-పత్తికొండ టౌన్ నందలి తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళలు సుగాలి.లలితబాయి, కురువ.లలిత, కురువ.వరలక్ష్మీ లను మానసికంగా వేధిస్తున్న పత్తికొండ తెలుగుదేశం నాయకులు సాంబశివారెడ్డిపై పార్టీ అధిష్టానం చర్యలు చేపట్టి పత్తికొండ బాధిత తెలుగు మహిళలకు న్యాయం చేయాలని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ఆఫీసు ముందు యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం. రాజేశ్వరి మరియు రాష్ట్ర అధ్యక్షురాలు నంది.విజయలక్ష్మి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం.రాజేశ్వరి మాట్లాడుతూ పత్తికొండ గ్రామైక్య సంఘం పొదుపు గ్రూపు సభ్యుల సమావేశం నిర్వహించకుండా పత్తికొండ వెలుగు అధికారులు అయిన మధుబాబు, చక్రధర్, శేషన్న , మహబూబ్ బాషాలు ఎమ్మెల్యే చెప్పారని వాళ్ళే సొంత నిర్ణయం తీసుకుని తీర్మానం చేసి మండల తెలుగు మహిళకు వివో ఏ(విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్) అప్పగించారు. తెలుగు మహిళ ఈరమ్మ స్థానికేతరురాలు. పైగా ఆమె పత్తికొండ నందలి ఏ పొదుపు గ్రూపుల్లో లేదు. మేము అడిగేది నిబంధనల ప్రకారం పోదుపు గ్రూపులో వున్న సభ్యులను, స్థానికులను మాత్రమే వివో ఏ లుగా గ్రామైక్య సంఘంలో నియమించాలన్నారు. అయితే నిబంధనలు ఉల్లంఘించి తెలుగు మహిళకు, తెలుగు మహిళ కుటుంబానికి మాత్రమే వివో ఏ లుగా నియమించి దాదాపు 500 మంది మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. 500 మంది మహిళలు కూడా తెలుగుదేశం పార్టీకి చెందిన వారే. మరి 500 మంది మహిళలు మా ఎమ్మెల్యేకు మా బాధలు చెప్పుకుందామని వెళితే కనీసం మహిళల సమస్య వినే ప్రయత్నం కూడా చేయకుండా మీరు పెద్దాయన సాంబశివా రెడ్డితో కలువండీ ఆయనతో మాట్లాడండి అని స్వయానా ఎమ్మెల్యే చెప్పడం శోచనీయమని ఆమె అన్నారు. పత్తికొండ లో ఏ సమస్య అయినా పరిష్కారం కావాలంటే, ఏ పనైనా జరగాలంటే సాంబశివారెడ్డినే అడగాలి. సాంబశివారెడ్డికి తెలీకుండా ఎమ్మెల్యే ఏ పని చేయరంటా అని ఆమె ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే కె.యి. శ్యాంబాబు గారా !, లేక సాంబశివారెడ్డినా అని ఆమె ప్రశ్నించారు. కాబట్టి ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ అధిష్టానం బాధిత పొదుపు మహిళలు అయిన తెలుగు మహిళల సమస్యలను పట్టించుకుని న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు నిరసన కార్యక్రమం అనంతరం కర్నూలు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అందుబాటులో లేక పోవడంతో తెలుగుదేశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకేపోగు.ప్రభాకర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాధిత మహిళలు సుగాలి లలితా బాయి, కే.డి.లలిత,కురువ వరలక్ష్మి , పార్వతిబాయి మరియు యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక సభ్యులు భారతమ్మ ,ఈరమ్మ ఎలీషా, భాను,పాలెం రాధా,లక్ష్మి , ఆకుతోట పద్మావతి, కొమ్ము పెద్దక్క,షేకున్ బి, లక్ష్మీశ్వరి, ఖాసీం బి, దస్తగిరమ్మ, సుశీలమ్మ , జయమ్మ,రంగమ్మ, వెంకటలక్ష్మి, సులోచన, రేవతి, ఖాజాబి,నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ ఉగ్రదాడిలో మృతి చెందిన కావలివాసి..



23-04-2025కావలి కానుక డివిజన్ ప్రతినిధి.. ముజీర్

జమ్ము కాశ్మీర్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన సోమిశెట్టి మధుసూదన్ బెంగుళూరులో %IBM% సాఫ్ట్వేర్ కంపెనీలో సీనియర్ ఆర్కిటెక్గా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. కావలి అన్నాల వారి వీధిలో నివాసముండే సోమిశెట్టి తిరుపాలు పద్మ దంపతుల కుమారుడిగా తెలిసింది. మృతుడు మధుసూదన్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. అదేవిధంగా బెంగుళూరులో స్థిరపడ్డ మధుసూదన్ వేసవి సెలవులు కావడంతో కుటుంబ సభ్యులతో విహారయాత్రకు కాశ్మీర్ వెళ్ళగా అక్కడ ఉగ్రవాదుల రూపంలో మృత్యువు కబళించింది. విహారయాత్రలో భాగంగా అక్కడ అనేకమంది యాత్రికులు ఒక పార్కులో గుమిగూడి ఆనందాలతో గడుపుతున్న సమయంలో ఒక్కసారిగా కొంతమంది ఉగ్రవాదులు పార్కులోనికి జొరబడి యాత్రికులపై కాల్పులు జరపడంతో కావలి నివాసి అయిన మధుసూధన్ తన తెలివితేటలతో బోర్లా పడుకున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. విషయాన్ని గ్రహించిన ఉగ్రవాదులు అతనిని వెల్లికలకుత్రిప్పి అంగాలను పరిశీలించి సున్తీ చేయించుకొని లేనందున అతి దారుణంగా కాల్చి 42 తూటాలను అతని శరీరంలో దించినట్లు ఆయన సమీప బంధువులు తెలిపారు. మధుసూధన్ పార్ధివ దేహాన్ని నిన్నరాత్రి ప్రత్యేక విమానంలో చెన్నైకి తరలించి అనంతరం అర్ధరాత్రికి కావలికి చేరుకోవడం జరిగింది. ఇదిలావుండగా తల్లిదండ్రులు హృద్రోగులు కావడంతో విషయాన్ని గోప్యంగా ఉంచిన బంధువులకు ఒక కఠిన పరీక్షగానే వుంది. అయినా మృతుని ఇంటిచుట్టూ అనేకమంది బంధువులు, మీడియా వారు చేరుకోవడంతో ఆ వృద్ధ దంపతులకు అనుమానం కలిగి ఏమైంది అని అడగటంతో చిన్న యాక్సిడెంట్ అయ్యింది ఏమీ పరవాలేదు అనిచెప్పడంతో వారిలో చిన్న కంగారు మొదలయ్యింది. దీంతో తన కుమారునికి ఏదో పెద్ద ప్రమాదం జరిగి వుంటుందనే భావన వారిలో కలగటంతో కుమారుడి మృతదేహాన్ని ఒక్కసరిగా చూసినా కొంత మేరకు తట్టుకోగలరన్న నమ్మకం అందరిలో ఏర్పడింది. నేడు మధ్యహ్నం లోపే అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఊరేగింపుగా బయలుదేరే ఈ అంత్యక్రియలకు పురపాలక మంత్రి పొంగూరు నారయణ, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొననున్నట్లు అంతర్గత సమాచారం.

# డోమెస్టిక్ గ్యాస్ ను హొటల్లో వాడితే జైలే

## తాహసిల్దార్ ప్రసాద్



ఏపి బ్యూరో చీఫ్ కానుక: అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకులోయ పట్టణంలోని పలు కిరాణా దుకాణాలో తాహసిల్దార్ ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం రాత్రి ప్లాస్టిక్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా దుకాణాల్లో డిస్పోజల్ గ్లాసులు వాటర్ బాటిల్స్ ఇతర రాష్ట్రాల నుంచి విక్రయిస్తున్న నకిలీ కూల్ డ్రింక్స్ చిరు వ్యాపారుల వద్ద దొరికాయి.వాటిని స్వాధీనం చేసుకొని పారబోసి డంపింగ్ యార్డుకు తరలించారు.నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు డిస్పోజల్ గ్లాసులు నకిలీ కూల్ డ్రింక్స్ అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.గృహ వినియోగం కోసం వాడే డోమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వాడటం నేరమని శిక్షార్హమని హెచ్చరించారు.కొందరు గ్యాస్ డెలివరీ చేసే వ్యక్తులు హొటళ్ల ప్రలోభానికి కక్కుర్తి పడి తక్కువ మొత్తానికి ఇళ్లకు సరఫరా చేసే గ్యాస్ సిలిండర్లను యధేచ్ఛగా నల్ల బజారుకు తరలిస్తున్నారన్నారు. హొటల్స్ లో వాణిజ్య అవసరాలకు కమర్షియల్ సిలిండర్లు మాత్రమే వాడాలని సూచించారు.19 కిలోలు ఉండే కమర్షియల్ సిలిండర్లు మాత్రమే వ్యాపార అవసరాలకు వాడాలన్నారు.ఇంటిలో వాడే సిలిండర్ 16 కిలోలు మాత్రమే ఉంటుందని అందుకు గృహ వినియోగం కోసం మాత్రమే అవి ముద్రితం అయి ఉంటుందని వివరించారు.రాయితీతో సరఫరా అయ్యే డోమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లను కమర్షియల్ గా వాడితే చట్టారీత్యా జరిమానాతోపాటు జైలు శిక్షకు కూడా ఆస్కారం ఉంటుందన్నారు.గ్యాస్ సిలిండర్ లను కమర్షియల్ గా వాడితే స్థానిక పోలీసులకు గాని అధికారులకు సైతం ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ గోవింద్ ఆర్ఐ బలరాం విఆర్ఓ కళ్యాణ్ సాయిబాబా వెంకటేష్ ప్రసాద్ అమ్ములు రుక్మిణి నంద పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరం పోలీసులు భారీగా గంజాయి స్వాధీనం - నలుగురు అరెస్టు.



చింతపల్లి కానుక ప్రతినిధి: అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఓ కీలక ఆపరేషన్ లో పోలీసులు 115 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని నలుగురిని అరెస్టు చేయడం జరిగిందని సిఐ వినోద్ బాబు తెలిపారు. మంగళవారం ఆయన చింతపల్లి పోలీస్ స్టేషన్ లో అన్నవరం ఎస్సై వీరబాబుతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నవరం గ్రామ శివారులో పోలీసులు వెహికల్ చెకింగ్ చేస్తుండగా పోలీసులను గమనించిన ఒక ఆటోలోని ఇద్దరు వ్యక్తులు, బైక్ పై వస్తున్న మరో ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించగా! పోలీసులు తక్షణమే స్పందించి వారిని పట్టుకున్నారని అన్నారు. అనంతరం ఆటోను బైక్ ను తనిఖీ చేయగా! ఆటోలో 115 కిలోల గంజాయి లభించిందని అన్నారు. పట్టబడిన నిందితులపై ఎన్డీపీఎస్ యాక్ట్ ప్రకారం క్రైమ్ నెంబర్ 5/2025 కింద కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. పట్టబడిన నిందితులను గంజాయి సరఫరాదారుని A1గా, గంజాయి సాగు చేసి అమ్మేవాడిని A2గా, బెంగళూరుకు చెందిన కొనుగోలుదారుడిని A3గా, గంజాయి రవాణా నిర్వహించేవారిని A4, A5 కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఈ ఆపరేషన్ లో మొత్తం 115 కిలోల గంజాయి, ఒక ఆటో, ఒక బైక్, రెండు సెల్ ఫోన్లు సీజ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యాచరణలో చురుకైన పాత్ర పోషించిన సిబ్బందిని ఆయన అభినందించారు. గంజాయి సాగు రవాణా పై ఉక్కుపాదం మోపడం జరిగిందని మాదక ద్రవ్యాల రవాణాపై పోలీసుల దాడులు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

# ఒంగోలులో హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన గౌరవ ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మాత్యులు వంగలపూడి అనిత.



హత్య కేసులోనే నిందితులు ఎంతటి వారైనా కఠిన శిక్ష తప్పదని హెచ్చరించిన రాష్ట్ర హోంమంత్రి

కానుక ఏప్రిల్ 23 ఒంగోలు ప్రతినిధి ఒంగోలులోని పద్మ టవర్స్ దగ్గర మంగళవారం హత్య జరిగిన నేర స్థలమునకు ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మాత్యులు వంగలపూడి.అనిత స్వయంగా వెళ్లి, నేర స్థలమును క్షుణ్ణంగా పరిశీలించారు. పరిస్థితులు చాలా బాధాకరంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర హోంమంత్రి గారు మాట్లాడుతూ టీడీపీ మాజీ %MPP% నేత ముప్పవరపు వీరయ్య చౌదరిని అతి దారుణంగా కిరాతకంగా చంపటం చాలా దురదృష్టకరమైన బాధాకరమైన విషయమన్నారు. మంచి పేరు ఉన్న వ్యక్తి అని ఎటువంటి కారణాలతో చంపడం జరిగిందో కాని, సంఘటన జరిగిన ప్రదేశానికి జిల్లా ఎస్పీ వెనువెంటనే చేరుకున్నారని, 12 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయటం ప్రతి బృందానికి ఒక డిఎస్పీ స్థాయి అధికారులను నియమించటం జరిగిందని, అన్ని కోణాల్లో దర్యాప్తు, సాంకేతికతను ఉపయోగించి ముద్దాయిలను పట్టుకుని చట్ట ప్రకారం శిక్ష పడే విధంగా చేస్తామన్నారు. వీరయ్య చౌదరి మృతికి శ్రద్ధాంజలి ఘటించారు. వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితులను పట్టుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర హోంమంత్రి వెంట ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ , మ్యారిటైంబోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య, ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు మరియు తదితరులు ఉన్నారు.

# మతోన్మాదుల పిరికిపందల చర్యలను ఖండిస్తున్నాం....

**మారువేషన్లో పదిమంది వచ్చి అమాయకుల ప్రాణాలు బలితీసుకున్నంత**

**మాత్రాన జాతి సమైక్యత ను దెబ్బ తీయలేరు**



కిషోర్ గునుకుల-జనసేన కానుక ఏప్రిల్ 23 నెల్లూరు స్టాఫ్ రిపోర్టర్భాదితుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ దేశం మొత్తం ఐక్యతను స్ఫూర్తిని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యతను గుర్తు చేసుకుంటూ ఈ మూడు రోజుల సందర్భంగా సంతాపం తెలుపవల్సిందిగా కోరుతున్నాం...అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలననుసరించి జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ సూచనల తోజమ్ము కాశ్మీర్ పహల్గామ్,బైసరన్ లో ఉగ్రవాద దాడిలో బలైన భారతీయులకు కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటిస్తూ జనసేన పార్టీ జిల్లా కార్యాలయం నెల్లూరు జిల్లా కార్యాలయం, గోమతి నగర్ నందు జనసేన జెండా అవనతం చేసి సంతాపం తెలియజేయడం జరిగింది.

పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఈ మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటి మూడు రోజులు సంతాప దినాలుగ ప్రకటించిన గాంధీ బొమ్మ సెంటర్ వద్ద క్యాండిల్ ర్యాలీ,రేపు సాయంత్రం అంబేద్కర్ విగ్రహం వద్ద కాండిల్ ర్యాలీ, శుక్రవారం సాయంత్రం అంబేద్కర్ బొమ్మ వద్ద మానవహారం తో సంతాపం తెలిపి జాతి స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు..ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్,కిషోర్ గునుకుల,సుందర్ రామిరెడ్డి, జమీర్, శ్రీరామ్, కృష్ణారెడ్డి, రవి,కొట్టె వెంకటేశ్వర్లు, పావుజెన్ని చంద్రశేఖర్, హరిరెడ్డి,కాకు మురళి, నాగిశెట్టి మురళి, బిల్లా ఉదయ్, యాసీన్, పవన్, రాజేష్, వెంకట్, ఆబిద్,వెంకీ, తదితరులు పాల్గొన్నారు

# ప్రగతికి పెద్దపీట.. పరిశ్రమలకు రాచబాట..



రాజానగరం: గత ఐదేళ్లుగా అభివృద్ధిలో వెనుకబడిన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రాష్ట్ర ఆదాయ వనరులు పెరగాలంటే పరిశ్రమలు, ఇతర సంస్థలు విరివిగా ఏర్పాటు కావాలన్న సత్యాన్ని గుర్తెరిగి ఆ దిశగా అడుగులు వేస్తోంది. తద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడంతో పాటు.. ప్రత్యక్షం గా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచే దిశగా కసరత్తు చేస్తున్నారు. ఆ క్రమంలోనే రాజానగరం మండలం కలవచర్లలో 104 ఎకరాల్లో పారిశ్రామికవాడ శరవేగంగా రూపుదిద్దుకుంటోంది.

**వసతుల కల్పనపై దృష్టి**

కలవచర్ల పారిశ్రామికవాడలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టి ప్రస్తుతం ఆ దిశగా కసరత్తు జరుగుతోంది. మే నెలాఖరు నాటికి రహదారులు, డ్రెయినేజీలు, విద్యుత్తు, మంచినీటి సౌకర్యం తదితరాలు సమకూర్చే విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని అధికారులు పనిచేస్తున్నారు. జూన్ మొదటి లేదా రెండో వారంలో ఔత్సాహిక పారిశ్రామివేత్తలకు స్థలాలు కేటాయించాలని నిర్ణయించు కున్నారు. మొత్తం 104 ఎకరాల పారిశ్రామికవాడను 369 స్థలాలుగా విభజించారు. వచ్చిన దరఖాస్తుల మేరకు 300 గజాల నుంచి ఒక ఎకరం వరకు స్థలం ఇవ్వడానికి ఏపీఐఐసీ ద్వారా చర్యలు తీసుకు న్నారు. **విద్యుత్తు ఉపకేంద్రం మంజూరు**

ఈ పారిశ్రామికవాడలో విద్యుత్తు ఉపకేంద్రాన్ని సైతం ప్రభుత్వం మంజూరు చేసింది. పారిశ్రామిక అవసరాలకు విద్యుత్తు సమస్య తలెత్తకుండా ఈ ఉపకేంద్రం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కృషితో మంజూరైంది. పారిశ్రామికవాడకు చేరుకునేందుకు అనుసంధానంగా ఒకవైపు గండేపల్లి, మరోవైపు రాజానగరం, ఇంకోవైపు కోరుకొండ నుంచి కలుపుతూ రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు.

**ఏకగవాక్ష అనుమతులు**

ఇక్కడ పెట్టుబడిదారులకు అవసరమైన అనుమతులన్నీ సింగిల్ విండో విధానం ద్వారా పొందేలా ఏర్పాటు చేశారు. పరిశ్రమలు నెలకొల్పేం దుకు ముందుకు వచ్చే వారికి ఇన్సెంటివ్ ఇవ్వడానికి సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని ద్వారా ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం పెరుగుతుంది, నిరుద్యోగు లకు ఉద్యోగకల్పన జరుగుతుంది. పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి జనరల్ కోటాలో 25 శాతం, బీసీ, ఎస్సీ, ఎస్టీ కోటాలో 45 శాతం రాయితీ ఇచ్చే విధంగానూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

**నాలుగు లక్షల మందికి ఉపాధి- బత్తుల బలరామకృష్ణ, ఎమ్మెల్యే, రాజానగరం**

కలవచర్ల పారిశ్రామికవాడ ద్వారా దాదాపు నాలుగు లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా వేస్తున్నాం. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఉత్పాదక యూనిట్లు, కుటీర పరిశ్రమలు, ప్యాకింగ్ యూనిట్లు, చిన్న తరహా పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటవుతాయి. పారిశ్రామికవాడకు ప్రత్యేకించి విద్యుత్తు ఉపకేంద్రం మంజూరు చేసిన సీఎంకి, ఉపముఖ్యమంత్రికి ధన్యవాదాలు.

## బాలీవుడ్ సంచలన క్రైమ్ థ్రిల్లర్ లో కిసిక్ బ్యూటీ!

తెలుగమ్మాయి శ్రీలీల బాలీవుడ్ ప్రయాణం మొదలైన సంగతి తెలిసిందే. ఆషీకీ 3తో అమ్మడు హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగు పెడుతుంది. కిసిక్ బ్యూటీగా పాన్ ఇండియాలో సంచలనమైన తర్వాత వచ్చిన అవకాశం ఇది. దీంతో ఈ బ్యూటీఫుల్ లవ్ స్టోరీలో అమ్మడు ఎలా అలరిస్తుంది? అన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం సెట్స్ లో ఉండగానే అమ్మడు మరో బాలీవుడ్ ఛాన్స్ అందుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇది సంచలన వెబ్ సిరీస్ కావడం విశేషం. షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో రాజ్ అండ్ డీకే తెరకెక్కించిన %-%ఫర్జీ%-% ఎంత వెబ్ సిరీస్ ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. ఇందులో దొంగనోట్లు ముద్రించే వ్యక్తి పాత్రలో షాహిద్ నటన..ఆహార్యం ఎంతగానో అలరించింది. దీంతో ఇటీవలే ఈ సిరీస్



కు సీక్వెల్ గా ఫర్జీ 2ని కూడా ప్రకటించారు. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయి. డిసెంబర్ లో షూటింగ్ ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారు. దీనిలో భాగంగా షాహిద్ కి జోడీగా శ్రీలీలను పరిశీలిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. బాలీవుడ్ లో కొంత మంది యంగ్ భామలను ఇప్పటికే స్క్రీనింగ్ చేసినప్పటికీ వాళ్లకన్నా శ్రీలీల పర్ఫెక్ట్ గా ఆ రోల్ కి సూటవుతుందట. దీంతో ఆ పాత్రకు శ్రీలీల దాదాపు ఎంపిక ఖరారైనట్లేనని అంటున్నారు. మరి ఈ విషయాన్ని మేకర్స్ ధృవీకరించాలి. ఇప్పటి వరకూ రాజ్ అండ్ డీకే సౌత్ నుంచి సమంతకు పెద్ద పీట వేసారు. ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్ సిరీస్ లో అవకాశం ఇచ్చారు. అటుపై సీటాడెల్ లోనూ సమంతనే తీసుకున్నారు.

కానీ ఫ్యామిలీ మ్యాన్ 3 లో ఛాన్స్ ఇవ్వలేదు. ప్రకటించిన సీటాడెల్ 2ని రద్దు చేసారు. కొత్తగా ఇప్పుడు రాజ్ అండ్ డీకే తమ వరల్డ్ లోకి శ్రీలీలను ఆహ్వానించడం ఇంట్రెస్టింగ్ గా మారింది. శ్రీలీల అక్కడా ప్రూవ్ చేసుకోగల్గితే రాజ్ అండ్ డీకే తో చాలా కాలం పాటు పనిచేసే అవకాశం ఉంటుంది. ఇంతవరకూ శ్రీలీల వెబ్ సిరీస్ ల్లోకి ఎంటర్ అవ్వని సంగతి తెలిసిందే.

## 'సౌత్ లో బొడ్డు జూమ్ చేసి మరీ..' రాజాసాబ్ బ్యూటీ షాకింగ్ కామెంట్స్

మాలీవుడ్ బ్యూటీ మాళవిక మోహనన్ గురించి అందరికీ తెలిసిందే. మాస్టర్ మూవీతో టాలీవుడ్ కు పరిచయమైన అమ్మడు.. ఆ తర్వాత వివిధ సినిమాల్లో యాక్ట్ చేసి తన నటనతో మెప్పించింది. ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కు జోడీగా రాజాసాబ్ లో యాక్ట్ చేస్తున్న మాళవిక.. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో షాకింగ్ కామెంట్స్ చేసింది. హాటర్ ఫ్లై ఇంటర్వ్యూలో అమ్మడు పాల్గొనగా, దక్షిణాది సినిమాల్లో నాభి వ్యామోహం ఎక్కువగా ఉంటుందనేది నిజమేనా అని హోస్ట్ అడిగారు. దీంతో అది నిజమే, సౌత్ సినిమాల్లో బొడ్డు చూపించడానికి ఎక్కువ ఇష్టపడతారని మాళవిక వ్యాఖ్యానించింది. "దక్షిణాది చిత్రాల్లో నాభి, నడుము అందాలపైనే ఎక్కువ ఫోకస్ పెడతారు. హీరోయిన్స్ విషయంలో.. నడుము, ఒంపులు ఎక్కువగా ఉన్న వారినే ఇష్టపడతారు.



నేను ముంబైలో పెరిగా. కాబట్టి అలా చూసి షాకయ్యా. అది నాకు చాలా కొత్త విషయం. నాభిపై అంత మక్కువ ఏంటో మరి" అంటూ మాళవిక మోహనన్ చెప్పుకొచ్చింది. సోషల్ మీడియాలో హీరోయిన్స్ పిక్స్ చూసినప్పుడు.. ఫుల్ గా జూమ్ చేస్తారని, అప్పుడు వాళ్ల బాడీ పార్టులు చూస్తారని మాళవిక తెలిపింది. అదే సమయంలో కెరీర్ స్టార్టింగ్ లో సన్నగా ఉండడం ట్రోల్స్ వచ్చాయని గుర్తు చేసుకుంది.

21 ఏళ్ల వయసులో డెబ్యూ ఇచ్చిన తనను చూసి చాలా ట్రోల్ చేశారని తెలిపింది. "20 ఏళ్లప్పుడు బాగా సన్నబడ్డా. అప్పుడు చూసి అంతా ట్రోల్స్ చేస్తే ఎంతో బాధపడ్డా. ఆ సమయంలో చాలా కష్టంగా అనిపించేది. ఎముకల గూడు, ఎమ్ముకల మీద చర్మం అని కామెంట్ చేసేవారు. వీటి కన్నా ఇంకా చాలా అవమానకర మాటలు పడ్డాను. ఎన్నో సార్లు నన్ను చాలా మంది అవమానించారు" అని చెప్పింది. అయితే యంగ్ ఏజ్ లో ఉన్నప్పుడు ఒకరు తమ బాడీపై అవమానకరంగా కామెంట్స్ చేయడం అస్సలు మంచి విషయం కాదని తెలిపింది. చెప్పాలంటే.. అది కూడా ఒక బెదిరింపు లాంటిదేనని చెప్పిన మాళవిక.. తాను చాలా ఇబ్బంది పడ్డానని, బాధపడ్డానని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం మాళవిక కామెంట్స్ నెట్టింట హాట్ టాపిక్ గా మారాయి.




# మే 1న బాక్సాఫీస్ వద్ద భారీ పోటీ




బాక్సాఫీస్ వద్ద ప్రతీ వారం మినిమం రెండు మూడు సినిమాలు రిలీజ్ అవడం కామన్. కానీ ఒకే రోజు బజ్ బాగా ఉన్న సినిమాలు మాత్రం ఎక్కువ రిలీజ్ కావు. మహా అయితే రెండు మోస్ట్ అవెయిటెడ్ సినిమాలు ఒకేరోజు రిలీజవుతాయి. సంక్రాంతికి లేదా సమ్మర్ లో మాత్రమే బజ్, హైప్ తో సంబంధం లేకుండా ఒకేరోజు ఎక్కువ సినిమాలను రిలీజ్ చేయడానికి మేకర్స్ ఇంట్రెస్ట్ చూపిస్తారు. ఇప్పుడు మే 1న కూడా బాక్సాఫీస్ వద్ద అలాంటి పోటీనే ఉండబోతుంది. సమ్మర్ సీజన్ ను వాడుకునేందుకు ఒకే రోజు ఐదు భాషల నుంచి సినిమాలు పోటీ పడనున్నాయి. దీంతో ఈ సమ్మర్ ఫైట్ ఏయే సినిమాల మధ్య ఉందా? వాటిలో ఏ సినిమాలకు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుందా అని తెలుసుకోవడానికి అందరూ ఆసక్తిగా ఉన్నారు. అయితే ముందుగా మే 1న రిలీజ్ కానున్న సినిమాలేంటో చూద్దాం. వాటిలో మొదటిగా తెలుగు నుంచి నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న హిట్3 సినిమా రిలీజ్ కానున్న విషయం తెలిసిందే. హిట్ ఫ్రాంచైజ్ లో భాగంగా వస్తోన్న ఈ సినిమాకు శైలేష్ కొలను దర్శకత్వం వహించాడు. ఈ మూవీపై అందరికీ మంచి అంచనాలున్నాయి. ఇక బాలీవుడ్ నుంచి అజయ్ దేవగన్ హీరోగా నటించిన రైడ్2 కూడా అదే రోజున రిలీజ్ కానుంది. రైడ్ 2 సినిమా ఇప్పటికే మంచి బజ్ ను క్రియేట్ చేసుకుంది. మౌనీ రాయ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ది భూత్నీ సినిమా మే 1వ తేదీనే థియేటర్లలో రిలీజవుతుంది. ఇక కోలీవుడ్ నుంచి తమిళ స్టార్ హీరో సూర్య నటించిన రెట్రో సినిమా రిలీజవుతుంది. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్ గా నటించింది. ఈ మూవీపై ఆల్రెడీ కోలీవుడ్ లో మంచి బజ్ నెలకొంది. కోలీవుడ్ నుంచి టూరిస్ట్ ఫ్యామిలీ అనే మరో సినిమా కూడా మే 1న రిలీజ్ కానుంది. ఇక మలయాళం నుంచి అభ్యంతరకుట్టావలి అనే సినిమా మే 1న రిలీజవుతోంది. ఈ మూవీలో ఆసిఫ్ అలీ నటిస్తున్నారు. వీటితో పాటూ మార్వెల్ స్టూడియోస్ నుంచి సూపర్ హీరో మూవీగా థండర్‌బోల్ట్స్ కూడా అదే రోజున ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అయింది. అంటే మే 1 న 5 భాషల నుంచి సినిమాలు బాక్సాఫీస్ వద్ద పోటీ పడనున్నాయన్నమాట. మరి వీటిలో ఏ సినిమా విజేతగా నిలుస్తుందో చూడాలి.

# కార్తీక్ సుబ్బరాజ్ 'రెట్రో'.. ఈసారి ఏం జరుగుతుందో?




కోలీవుడ్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో ప్రముఖ హీరో సూర్య లీడ్ రోల్ లో నటిస్తున్న మూవీ రెట్రో. పూజా హెగ్డే హీరోయిన్ గా నటించిన ఆ సినిమా... ఇప్పుడు రిలీజ్ కు సిద్ధమవుతోంది. మే 1వ తేదీన వరల్డ్ వైడ్ గా రిలీజ్ కానున్న రెట్రో సినిమా ట్రైలర్ ను రీసెంట్ గా మేకర్స్ రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. రెట్రో.. లవ్, యాక్షన్, వయోలెన్స్ మూవీగా ట్రైలర్ చూస్తే తెలుస్తోంది. అదే సమయంలో రెట్రో లుక్ లో సూర్య అదరగొట్టినట్లు అర్థమవుతోంది. పూజా నేచురల్ గా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా కార్తీక్ సుబ్బరాజ్ స్టైల్ లో రెట్రో ట్రైలర్ కూడా చాలా ఫాస్ట్ గా.. ఫుల్ యాక్షన్ తో సాగిందనే చెప్పాలి. ట్రైలర్ లో గ్రిట్టీ విజువల్స్, లేయర్డ్ స్టోరీ టెల్లింగ్.. ఇవన్నీ కార్తీక్ సుబ్బరాజ్ సిగ్నేచర్ స్టైల్. అయితే ట్రైలర్ రిలీజ్ అయ్యాక.. సోషల్ మీడియాలో తెలుగు ఆడియన్స్ నుంచి మిక్స్ డ్ రెస్పాన్స్ వస్తోంది. ట్రైలర్ కాస్త కన్ఫ్యూజన్ గా ఉందని చెబుతున్నారు. సినిమా స్టోరీలైన్ తోపాటు ఎమోషన్స్ అర్థం కాలేదని అంటున్నారు. అయితే కార్తీక్ సుబ్బరాజ్ స్టోరీ టెల్లింగ్.. తెలుగు ప్రేక్షకుల్లో చాలా మందికి పెద్ద ఎక్కదు. ఇది ఇప్పటికే పలుమార్లు ప్రూవ్ అయింది. పెట్టా, మహాన్, జిగర్తాండ డబుల్ ఎక్స్ వంటి సుబ్బరాజ్ గత సినిమాల విషయంలో అదే జరిగింది. అలా అని నచ్చినవారు లేరని కాదు.. కొందరు స్పెషల్ ఆడియన్స్.. ఆయన సినిమాలకు ఎట్రాక్ట్ అయిపోతారు. అదే సమయంలో కోలీవుడ్ లో కూడా కార్తీక్ సుబ్బరాజ్ సినిమాలు.. కమర్షియల్ గా కన్నా కల్ట్ హిట్స్ గానే ఎక్కువగా నిలుస్తాయి. కొన్ని అరుదుగా బ్లాక్ బస్టర్ హిట్ స్టేటస్ పొందుతాయి. దీంతో ఇప్పుడు రెట్రో విషయంలో ఏం జరుగుతుందనే హాట్ టాపిక్ గా మారింది. ట్రైలర్ రిలీజ్ అయ్యాక కల్ట్ హిట్ అవుతుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. స్టోరీ లైన్ క్లియర్ గా తెలియడం లేదని చెబుతున్నారు. మరికొందరు.. ట్రైలర్ కన్నా మూవీ వచ్చాక అసలు విషయం తెలుస్తుందని అంటున్నారు. ఇప్పటి నుంచి ఊహాగానాలు కరెక్ట్ కాదని కామెంట్లు పెడుతున్నారు. మొత్తానికి రెట్రో మూవీ కోసం సోషల్ మీడియాలో జోరుగా చర్చ జరుగుతోంది. మరి చివరకు రెట్రో మూవీ ఎలా ఉంటుందో.. కార్తీక్ తెలుగు ఆడియన్స్ ను మెప్పిస్తారో లేదో చూడాలి.

## పొట్టి ఫ్రాకులో దిశా పటానీ కిల్లింగ్

సీకే బ్యూటీ దిశా పటానీ బోల్డ్ ఫోటోషూట్లు, బికినీ విన్యాసాల గురించి చెప్పాల్సిన పని లేదు. నటిగా కెరీర్ లో ఆశించిన విజయాలేవీ లేకపోయినా, గూగుల్ లో ట్రెండింగ్ బ్యూటీగా నిరంతరం యువతరం హృదయాల్లో గిలిగింతలు పెడుతూనే ఉంది. పాపులర్ లోదుస్తుల బ్రాండ్ కెల్విన్ క్లెయిన్ బ్రాండ్ అంబాసిడర్ గా దిశా పేరు మార్మోగింది. ముఖ్యంగా సోషల్ మీడియాలో దిశా పటానీ ఫాలోయింగ్ అమాంతం పెరగడానికి సీకే లోదుస్తుల ప్రచారం ఒక ఎత్తుగడ. స్విమ్ సూట్లు, బికినీలు, యోగా భంగిమలు.. వరుస ఫోటోషూట్లతో సోషల్ మీడియాల్లో దిశా కంటికి కునుకుపట్టనివ్వని ట్రీటిస్తోంది.



తాజాగా ఈ బ్యూటీ పొట్టి ఫ్రాకులో థై సొగసులను ప్రదర్శిస్తున్న ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. దిశా సిల్వర్ కలర్ మిరుమిట్లు గొలిపే ఫ్రాక్ లో అందాలను ఆరబోసింది.

బాడీ హగ్గింగ్ క్రిస్టలైన్ ఫ్రాక్ మెరుపులు మిరుమిట్లతో కళు చెదిరే ట్రీటిస్తోంది. ఎప్పటిలాగే దిశా లేటెస్ట్ ఫోటోషూట్ ని యూత్ వైరల్ గా షేర్ చేస్తోంది. దిశా ఈ కొత్త లుక్ లో కిల్లింగ్ అంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే... దిశా పటానీ ఇటీవలే కల్కి 2898 ఏడి లో నటించింది. అటు తమిళంలో సూర్య కంగువలోను దిశా నటించిన సంగతి తెలిసిందే. తదుపరి బిగ్ సినిమా గురించి ఇంకా ప్రకటించాల్సి ఉంది.

## ట్రెండీ లుక్‌తో అనసూయ అరాచకం!

మొదట టెలివిజన్ రంగంలో గుర్తింపు అందుకుని ఆ తరువాత బిగ్ స్క్రీన్‌పై తనదైన ముద్ర వేసుకున్న నటి అనసూయ భరద్వాజ్. ఆమె టాలెంట్ అందం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. యాంకర్‌గా ఉన్నప్పుడు హ్యూమర్‌తో ఆకట్టుకుంది. తర్వాత 'క్షణం', 'రంగస్థలం', 'పుష్ప' లాంటి సినిమాలతో నటిగా ట్రాన్సిషన్ అద్భుతంగా చేసుకుంది. ముఖ్యంగా పుష్పలో 'దాక్షయణి' పాత్ర ఆమె కెరీర్‌లో టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. ఇక లేటెస్ట్ గా అనసూయ చేసిన ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బ్లాక్ టాప్, స్కై బ్లూ స్కర్ట్‌లో ఓ మోడ్రన్ లుక్‌తో మెరిసిపోతున్న అనసూయ స్టైలిష్ గా దర్శనమిచ్చింది. జస్ట్ క్లాసిక్ లుక్ అని చెప్పుకోవచ్చు. మెటాలిక్ ఫాబ్రిక్ టచ్, జిప్ డిజైన్ విత్ స్లీవ్‌లెస్ స్టైల్‌తో ఈ డ్రెస్సింగ్



మోడర్న్ యూత్‌కు తెగ నచ్చేసినట్లు లైక్స్ చూస్తేనే అర్థమవుతుంది. ఫోటోల్లో ఆమె ఎక్స్‌ప్రెషన్స్ మూడ్స్‌ను బాగా క్యాచ్ చేస్తూ కనిపించాయి. ఒక్కో పోజ్‌కి వేరే వేరే మూడ్‌ను చూపించగలిగిన అనసూయ ప్రొఫెషనల్ యాక్ట్రెస్‌గా ఎంత అభివృద్ధి చెందినదో స్పష్టంగా తెలుస్తోంది. ఆమె కళ్లలో కనిపిస్తున్న కాన్ఫిడెన్స్, కెమెరా ఫ్రెండ్లీ నేచర్ అన్నీ ఆమె అందాన్ని మరింత హైలైట్ చేస్తున్నాయి. ఈ ఫోటోలకు భారీ లైక్స్ వస్తుండగా, అభిమానులు కామెంట్స్‌లో "కిల్లర్ లుక్", "ఎటిట్యూడ్ క్వీన్", "బోల్డ్ అండ్ బ్యూటిఫుల్" అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సోషల్ మీడియాలో ఫాలోవర్స్‌కి ఫ్యాషన్ ట్రెండ్ చెప్పేలా అనసూయ ఈ ఫోటోషూట్‌లో నలుగురికీ ప్రేరణగా నిలుస్తోంది. ప్రస్తుతం స్టార్ మా ఛానెల్‌లో ప్రసారమవుతోన్న 'కిరాక్ బాయ్స్ అండ్ ఖిలాడీ గర్ల్స్ 2' షోకి అనసూయ యాంకర్‌గా వ్యవహరిస్తోంది. ఈ షోలో ఆమె హోస్టింగ్ స్టైల్‌తో పాటు ఈ విధమైన ఫోటోషూట్స్‌తో మరింత ఫాలోయింగ్ పెంచుకుంటోంది.

కెరీర్‌లోనే కాకుండా స్టైల్ లోనూ అనసూయ ఎప్పటికీ ట్రెండింగ్‌లోనే ఉంటుంది అనడానికి ఈ ఫోటోలు నిదర్శనం.

PRINTED & PUBLISHED BY SUDHARANI SATTIRAJU #12-8-275/11 F NO 101, VARSHITH VILLA, ALUGADDABAVI, METTUGUDA, SECUNDERABAD 500017 TS , ON BEHALF OF OWNER M L PUBLICATIONS #3-27 , PENUMUDI POST, REPALLE MDL, GUNTUR-522265 AP AND PRINTED AT #3-27, PENUMUDI POST, REPALLE MDL, GUNTUR 522265 AP, PUBLISHED AT #3-27, PENUMUDI POST, REPALLE MDL, GUNTUR 522265 AP , EDITOR MALLIKARJUNA RAO SATTIRAJU, MOBIL NO 9182500098, EMAIL: kanuka.telugudaily@gmail.com